www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి YADADRI BHUVANAGIRI | సంపుటి: 1 VOLUME : 1 | సంచిక: 352 ISSUE : 352 | మంగళవారం, 19 మే, 2026 TUESDAY, MAY 19, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి EDITOR : POLOJU SRINIVASA CHARY | పేజీలు: 8 PAGES : 8 | వెల: 5-00 RS : 5-00 |
|---|---|---|---|---|---|---|

## తొర్రూర్‌లో చదరపు గజం రూ.45,500

- బహదూర్‌పల్లిలో చదరపు గజం రూ.40,500
- రాజీవ్ స్వగృహ ఓపెన్ ప్లాట్ల విక్రయానికి మంచి స్పందన
- సుమారు రూ.83 కోట్ల మేర ఆదాయం రాక

2 లో..



# నక్సలిజం నిర్మూలనే లక్ష్యం

- నక్సల్స్ రహిత రాష్ట్రంగా తెలంగాణ
- కృషి చేసిన పోలీస్ అధికారులకు సన్మానం
- వారి కృషి అసామాన్యమని మంత్రి అమిత్ షా కితాబు

**రాయ్‌పూర్, (వార్త వేదిక సూర్య)-మే18:** దేశాన్ని పట్టి పీడిస్తున్న వామపక్ష తీవ్రవాదానికి ముగింపు పలికి, నక్సలిజం రహిత సమాజాన్ని నిర్మించడమే కేంద్ర ప్రభుత్వ సంకల్పమని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు. ఛత్తీస్‌గడ్ లోని జగదల్పూర్ లో సోమవారం నాడు తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలలో మావోయిస్టుల నిర్మూలనకు కృషి చేసిన పోలీస్ అధికారులను ఆయన సన్మానించారు .తెలంగాణ రాష్ట్రంలో నక్సలిజాన్ని సమలంగా అణచివేసి, రాష్ట్రాన్ని నక్సల్స్ రహితంగా తీర్చిదిద్దడంలో ప్రతిభ కనబరిచిన తెలంగాణ పోలీస్ ఉన్నతాధికారులను సన్మానించారు. ప్రత్యేకించి తెలంగాణ రాష్ట్రంను ప్రస్తావించారు. ఈ సందర్భంగా తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సివి ఆనంద్, రాష్ట్ర భద్రతా సలహాదారు,మాజీ డిజిపి బి.శివధర్‌రెడ్డి, డీజీపీ ఆపరేషన్స్ (ఆక్టోపస్ / గ్రేహౌండ్స్) అనిల్ కుమార్, మల్కాజ్‌గిరి కమిషనర్ / మాజీ ఎసఐబీ ఐజీపీ సుమతితో పాటు ఆమె నేతృత్వంలోని ఎసఐబీ బృందాన్ని అమిత్ షా సత్కరించి, వారి విశేష సేవలను అభినందించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. జనవరి 2024లో ఒక అంతర్గత సమావేశంలో 31 మార్చి 2026 నాటికి దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా తుడిచిపెట్టాలని తాము కాలపరిమితిని నిర్దేశిరచుకున్నట్లు వెల్లడించారు. మేం ఈ నిర్ణయం తీసుకున్నప్పుడు చాలామంది ప్రైవేట్ చర్చల్లో ఇది సాధ్యం కాదంటూ సందేహాలు వ్యక్తం చేశారు. కానీ మేం స్పష్టమైన ప్రణాళికతో, పక్కా వ్యూహంతో ముందుకు సాగాం. మా దంతేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో ఈ రోజు బస్తర్ ప్రాంతాన్ని నక్సల్స్ రహితంగా ప్రకటించడం ఎంతో సంతోషంగా ఉందని అమిత్ షా పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్ ఇప్పుడు నక్సలిజం మహమ్మారి నుంచి విముక్తి పొందిందని, వామపక్ష తీవ్రవాదానికి వ్యతిరేకంగా సాగిన సుదీర్ఘ పోరాటంలో ఇదొక చారిత్రాత్మక మిగతా 2లో..

# మరింత పటిష్టంగా భారత్-నార్వే బంధం

## ఇంధనం, ఆవిష్కరణలు, సాంకేతికతలలో సహకారం

- ఇరు దేశాల మధ్య గ్రీన్ స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్ ఏర్పాటు
- నార్వే పర్యటనలో ప్రధాని మోడీ కీలక ప్రకటన

**న్యూఢిల్లీ, మే18:** భారత్‌‘నార్వే సంబంధాలను కొత్త స్థాయికి తీసుకెళ్లే దిశగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు. ఇరు దేశాల మధ్య గ్రీన్ స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. అలాగే స్వచ్ఛ ఇంధనం, సముద్ర రంగం, ఆవిష్కరణలు, సాంకేతికతలలో సహకారాన్ని మరింత బలోపేతం చేయనున్నట్లు ప్రధాని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్‌కు మద్దతుగా నిలిచినందుకు నార్వే ప్రభుత్వానికి మోదీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా రాజకీయ, ఆర్థిక అస్థిరత పెరుగుతున్న సమయంలో భారత్‌‘యరప్ భాగస్వామ్యం మరింత కీలకమైందని మోదీ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం, అంతర్జాతీయ నిబంధనలు, శాంతి భద్రతల పరిరక్షణలో భారత్, యరప్ కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు. భారత్‌‘ఈయ మధ్య చారిత్రక ఒప్పందంతో భారత్, నార్వేకు అనేక ప్రయోజనాలున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. భారత్‌‘నార్వే మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం కుదిరిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మిగతా 2లో..



# బుల్లెట్ వేగంతో రాయల్ ఎన్‌ఫీల్డ్ ఫ్యాక్టరీ

- సిఎం చంద్రబాబుతో ప్రతినిధుల భేటీ
- నిర్ణీత గడువులోగా ప్రాజెక్టులు పూర్తి
- అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశం

**అమరావతి, (వార్త వేదిక సూర్య)-మే18:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ రాయల్ ఎన్‌ఫీల్డ్ భారీ పెట్టుబడితో తయారీ యనిట్ ఏర్పాటు చేయనుంది. ఈ నేపథ్యంలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ ప్రతినిధులు సోమవారం రాష్ట్ర సచివాలయంలో సమావేశమయ్యారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ సీఈఓ గోవింద రాజన్ నేతృత్వంలోని బృందం సీఎంను మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా బులెట్ మోటార్ సైకిల్ మోడళ్లను సీఎం పరిశీలించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామి ఇచ్చారు. బు‘లలెట్ మోటార్ సైకిల్ తయారీ యనిట్‌కు ఏపీ ప్రభుత్వం ప్రోత్సాహకాలను కల్పించటంపై ఆ సంస్థ ప్రతినిధులు సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. తిరుపతి జిల్లా సత్యవేడు మండలం రాళ్లకుప్పం, వానల్లూరు గ్రామాల వద్ద రూ.2500 కోట్ల పెట్టుబడితో రాయల్ ఎన్‌ఫీల్డ్ మిగతా 2లో..





# కేరళం సిఎంగా సతీశన్ ప్రమాణం

## ఆయనతో పాటు ప్రమాణం చేసిన 20 మంది మంత్రులు..

- ఖర్గే, రాహుల్, రేవంత్ రెడ్డి, సిద్దరామయ్య హాజరు
- జూన్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు
- తొలి కేబినెట్ భేటీలోనే కీలక నిర్ణయాలు

**తిరువనంతపురం, (వార్త వేదిక సూర్య)-మే18:** కేరళ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వీడీ సతీశన్ కేరళం రాష్ట్ర కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం ఉదయం గవర్నర్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. తిరువనంతపురంలోని సెంట్రల్ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. కాగా, మొత్తం 20 మందితో మంత్రివర్గం ఏర్పాటు అయింది. సతీశన్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగా.. 20 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. 20 మందిలో 14 మంది తొలిసారిగా బాధ్యతలు చేపట్టినవారే కావడం గమనార్హం. సామాజిక, ప్రాంతీయ, మిత్రపక్షాల సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని కాంగ్రెస్ అధిష్ఠానం మంత్రులను ఎంపిక చేసింది. దీంతో దశాబ్దం తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యడీఎఫ్) తిరిగి అధికారంలోకి వచ్చింది. కేరళ ప్రతిపక్ష నాయకుడిగా బాధ్యతలు చేపట్టిన మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, సిద్ధరామయ్య, సుఖ్విందర్ సింగ్ సుఖు, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తదితరులు హాజరయ్యారు. పార్టీ వర్గాలు వెల్లడించిన వివరాల ప్రకారం.. సీఎం సతీశన్ ఆర్థిక, ఓడరేవుల శాఖలతో సహా పలు కీలక పోర్ట్‌ఫోలియోలను తనవద్దే ఉంచుకునే అవకాశం ఉంది. సీనియర్ కాంగ్రెస్ నేత రమేష్ చెన్నితాలకు విజిలెన్స్‌తో పాటు హోం శాఖ బాధ్యతలను అప్పగించనున్నట్లు తెలుస్తోంది. కేరళ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సన్నీ జోసెఫ్‌కు రెవెన్యూశాఖ కేటాయించాలని యడీఎఫ్ నిర్ణయం తీసుకుంది. ఇకపోతే కొచ్చికి సమీపంలోని నెట్టూర్‌లో 1964లో వీడీ సతీశన్ జన్మించారు. వృత్తిరీత్యా న్యాయవాది అయిన ఆయన.. సామాజిక కార్యకర్తగానూ పేరొందారు. కేరళ విద్యార్థి మిగతా 2లో..



## బండి భగీరథ్‌పై అదనపు సెక్షన్లు

- మరింత పకడ్బందీగా కేసు విచారణ
- నేరం రుజువైతే పదేళ్లకు మించి జైలు శిక్ష ప
- బాధితురాలిపై పలుమార్లు అత్యాచారం చేశాడనే ఆరోపణలు

2 లో..

# దేశంలో చమురు కొరత లేదు

- మరోమారు పుకార్లను ఖండించిన కేంద్రం

**న్యూఢిల్లీ, మే18:** భారత్‌లో కేవలం తొమ్మిదిన్నర రోజులకు సరిపడా చమురు నిల్వలు మాత్రమే ఉన్నాయంటూ వస్తున్న వార్తలను కేంద్ర ప్రభుత్వం ఖండించింది. దేశంలో చమురు కొరత అంటూ సోషల్ విడియాలో వైరల్ అవుతున్న వార్తలపై కేంద్రం స్పష్టతనిచ్చింది. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే కొందరు ఇలాంటి అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని, వీటిని ప్రజలెవరూ నమ్మవద్దని పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ (ఖఎః ఈజీఇఃబి అరఇ) విభాగం స్పష్టం చేసింది. అమెరికా మినహాయింపు గడువు ముగిసినప్పటికీ రష్యా నుంచి చమురు కొనుగోళ్లు కొనసాగుతాయని స్పష్టం చేసింది. ’రష్యా చమురుపై అమెరికా ఆంక్షల సమయంలో కూడా భారత్ అక్కడి నుంచి కొనుగోలు చేసింది. ఆంక్షలు సడలించినపుడూ మిగతా 2లో..



# మ్యూజియాలు జీవన విధానానికి అద్దం పట్టే జ్ఞాన కేంద్రాలు

- భావితరాలకు భద్రపరచిన అమల్య వారసత్వ సంపద
- అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవంలో మంత్రి జూపల్లి

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే18:** మ్యూజియాలు అనేవి కేవలం పురాతన వస్తువుల నిల్వ కేంద్రాలు మాత్రమే కావని, అవి మన నాగరికత, సంస్కృతి, చరిత్ర, సంప్రదాయాలు, జీవన విధానానికి అద్దం పట్టే జ్ఞాన కేంద్రాలని పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి మిగతా 2లో..

# ప్రమాదాల సమయంలో ‘గోల్డెన్ అవర్’ కీలకం

- తక్షణం స్పందిస్తే ప్రమాదాల నివారణ సాధ్యం
- మాక్ డ్రిల్ ప్రారంభించిన మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే18:** ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడడం, వీలైనంత వరకూ ఆస్తులకు నష్టం కలగకుండా చూడడమే లక్ష్యంగా ప్రభుత్వ పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు ప్రపంచస్థాయి సాంకేతికతతో విపత్తు రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న విపత్తు నిర్వహణ మిగతా 2లో.



సంపుటి: 1 సంచిక: 352 వార్త వేదిక సూర్య మంగళవారం, 19 మే, 2026

# ప్రమాదాల సమయంలో 'గోల్డెన్ అవర్' కీలకం

(మొదటి పేజీ తరువాయి)

మాక్ ఎక్సర్‌సైజ్‌లలో భాగంగా, హైదరాబాద్ లోని నె'లకెస్ రోడ్ హెచఎండీఏ గ్రౌండ్స్ వద్ద సోమవారం నిర్వహించిన మాక్ డ్రిల్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. అనంతరం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వివిధ శాఖల ఉన్నతాధికారులతో విపత్తు నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... వివిధ రాష్ట్రాలలో అమలు చేస్తున్న అత్యుత్తమ విధానాలకు అనుగుణంగా తెలంగాణలో విపత్తు నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని మంత్రి వెల్లడించారు. ప్రకృతి విపత్తులు, అగ్నిప్రమాదాలను సమర్ధవంతంగా ఎదుర్కొవడానికి ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్న అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని, అత్యాధునిక పరికరాలను పరిశీలించి, వాటి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను, ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ సహకారంతో నిర్వహిస్తున్న ఈ మాక్ డ్రిల్ ద్వారా లభించే అనుభవాలతో అధికారులు విపత్తుల సమయంలో మరింత బాధ్యతాయుతంగా, సమర్ధవంతంగా సేవలు అందించాలని సూచించారు. వరదలు, అగ్నిప్రమాదాలు, పారిశ్రామిక ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు వేగవంతమైన స్పందన, వివిధ శాఖల మధ్య సమన్వయం, ముందస్తు సన్నద్ధత ఎంతో కీలకమని ఆయన అన్నారు. 'రకృతి విపత్తులు సంభవించినప్పుడు మొదటి గంట ఎంతో కీలకమైనదని, దానిని 'గో'డలెన్ అవర'గా పరిగణించాలని పేర్కొన్నారు. ఆ సమయంలో సిబ్బంది అంతా పూర్తి సమన్వయంతో పనిచేస్తూ, అందుబాటులో ఉన్న అత్యాధునిక ఎక్విప్‌మెంట్‌ను సరిగ్గా వినియోగించి ప్రజలకు



తక్షణ సేవలు అందించాలన్నారు. అగ్నిప్రమాదాలు, వరదల సమయంలో అన్ని వ్యవస్థలు సకాలంలో స్పందించి ఆస్తి, ప్రాణ నష్టాలను కనిష్ట స్థాయికి తగ్గించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రమాదం జరిగిందనే కాల్ రాగానే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా సరైన సమయంలో, సరైన ప్రాంతానికి చేరుకుని బాధిత ప్రజలకు సకాలంలో వైద్య, రక్షణ సేవలు అందించడం అధికారుల బాధ్యత అని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. వరదలు, అగ్నిప్రమాదాలు, ఆకస్మిక ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, వేగంగా సహాయక చర్యలు చేపట్టడం, అత్యవసర సేవలను సమన్వయం చేయడం కోసం ఇటువంటి మాక్ డ్రిల్‌లు ఎంతో ఉపయోగపడతాయని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గత చరిత్రను గుర్తుచేశారు. 1908లో సంభవించిన హైదరాబాద్ మహావరదలను, ఇటీవలి కాలంలో వచ్చిన గోదావరి?కృష్ణా నదుల వరదలను ప్రస్తావిస్తూ... విపత్తుల విషయంలో అప్రమత్తత లేకపోతే ఎంతటి ఘోర నష్టం జరుగుతుందో చరిత్ర చెబుతోం



దన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక పరికరాలు, శిక్షణ పొందిన రెస్క్యూ బృందాలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా సిద్ధంగా ఉండాలని సూచించారు. అడవుల్లో సంభవించే అగ్నిప్రమాదాలు పచ్చదనాన్ని నాశనం చేస్తుంటే, పట్టణ ప్రాంతాల్లో పెరుగుతున్న అగ్నిప్రమాదాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయంగా విపత్తుల సమయంలో చేపట్టిన రక్షణ చర్యలను అధ్యయనం చేస్తూ తెలంగాణలో అత్యుత్తమ విపత్తు నిర్వహణ వ్యవస్థను రూపొందిస్తున్నామని స్పష్టం చేశారు. మాక్ డ్రిల్‌లో భాగంగా గాలితో నింపే లైఫ్ బోట్లు, నీటిలో చిక్కుకున్న వారిని రక్షించే అత్యాధునిక సాంకేతిక పద్ధతులు, అత్యవసర తరలింపు చర్యలు, సమన్వయంతో కూడిన రెస్క్యూ ఆపరేషన్‌లను ప్రత్యేక బృందాలు ప్రత్యక్షంగా ప్రదర్శించి చూపించాయి. అనంతరం మంత్రి నెక్లెస్ రోడ్ బోటింగ్ క్లబ్‌ను సందర్శించి అక్కడి రెస్క్యూ కార్యకలాపాలను స్వయంగా పరిశీలించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంత విస్తృత స్థాయిలో మాక్ ఎక్సర్‌సైజ్‌లు నిర్వహించడం అభినందనీయమని పేర్కొంటూ ఎన్‌డీఆరఎఫ్, ఎస్‌డీ ఆరఎఫ్, విపత్తు నిర్వహణ శాఖ ,జిల్లా అధికారులను మంత్రి అభినందించారు. ఈ భారీ మాక్ డ్రిల్ కార్యక్రమంలో విపత్తు నిర్వహణ శాఖ కార్యదర్శి దాసరి హరిచందన, తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక శాఖ డీజీ విక్రమ్ సింగ్ మాన్, హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్, ఎన్‌డీఎంఏ లీడ్ కన్స్‌టలెంట్ మేజర్ జనరల్ (రిటైర్డ్) సుధీర్ బెల్ పాల్గొన్నారు. వీరితో పాటు పోలీస్,్గర్, ఎన్‌డీఆరఎఫ్, ఎస్‌డీఆరఎఫ్, రెవెన్యూ, వైద్య ఆరోగ్య, జీహెచఎంసీ , హైడ్రా, పరిశ్రమలు, రవాణా, పశుసంవర్ధక, వెటర్నరీ తదితర శాఖల అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మరింత పటిష్టంగా భారత్-నార్వే బంధం

(మొదటి పేజీ తరువాయి)

ఇస్రో'నార్వే స్పేస్ ఏజెన్సీ మధ్య ఒప్పందం కుదిరిందని, పరిశోధనల కోసం నార్వే సహాయం తీసుకుంటామని పేర్కొన్నారు. నార్వే సంస్థలు భారతదేశంలో గ్రీన్ ఎనర్జీ, షిప్పింగ్, బ్లూ ఎకానమి, డిజిటల్ టెక్నాలజీ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని మోదీ ఆహ్వానించారు. అలాగే ఆర్కిటిక్ పరిశోధనలు, అంతరిక్ష రంగం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సెమికండక్టర్లు, డిజిటల్ ఇన్నోవేషన్ వంటి రంగాల్లో కూడా భారత్'నార్వే కలిసి పనిచేయనున్నట్లు తెలిపారు.



# నక్సలిజం నిర్మూలనే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

మైలురాయి అని ఆయన కొనియాడారు. 1970వ దశకం నుంచి 31 మార్చి 2026 వరకు దాదాపు మదు తరాల పాటు దేశ ప్రజలు నక్సలిజం అనే ఒక పీడకలను చవిచూశారని అమిత్ షా ఆ వేదన వ్యక్తం చేశారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో తీవ్ర రక్తపాతం, అభివృద్ధి నిలిచిపోవడం, యువత భవిష్యత్తు అంధకారమవ్వడం వంటి పరిస్థితులు ఉండేవని గుర్తుచేశారు. నక్సలిజం నిర్మూలన పోరాటంలో దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాలకు చెందిన జవాన్లు ప్రాణ త్యాగం చేశారని, వారి బలిదానాల వల్లే నేడు ఈ విజయం సాధ్యమైందని హోం మంత్రి అన్నారు. క్సలిజం కేవలం ఒక ప్రాంతానికి పరిమితమైన సమస్య కాదని, తన సొంత రాష్ట్రమైన గుజరాత్‌తో పాటు దేశవ్యాప్తంగా దీనిపై ఆందోళన ఉండేదన్నారు.క జీవిత కాలంలో సాధించలేమనుకున్న అసాధ్యమైన లక్ష్యాన్ని, భద్ర తా దళాల సమన్వయం మరియు పట్టుదలతో సాకారం చేశామని అమిత్ షా హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, భద్రతా దళాల ప్రతిని ధులు పాల్గొన్నారు.





# కేరళం సీఎంగా సతీశన్ ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)

విభాగంతో ఆయన రాజకీయ ప్రస్థానం మొదలైంది. తర్వాత యత్ కాంగ్రెస్‌లో చేరి, పార్టీని బలంగా ముందుకు తీసుకెళ్లారు. తర్వాత కాంగ్రెస్‌లో ఒక్కో మెట్టూ ఎక్కుతూ ప్రజానేతగా, సంస్కరణాభిలాషిగా ఎదిగారు. 2001లో పరావుర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలో నిలిచి, వరుసగా ఆరుసార్లు విజయం సాధించారు. 2021లో ఆయన కెరీర్ మలుపు తిరిగింది. ఆ ఎన్నికల్లో ఎల్‌డీఎఫ్ గెలుపొందగా.. యడీఎఫ్ విపక్షానికే పరిమితమైంది. కానీ ఆయన అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా నియమితులయ్యారు. అవినీతి, గోల్డ్ స్మగ్లింగ్ వివాదం, శాంతి భద్రతలు, పరిపాలనాపరమైన వైఫల్యా లను ఎత్తిచూపి పినరయి విజయన్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టారు. అందుకే ప్రస్తుతం సీఎం ఎంపిక కోసం ఏఐసీసీ పరిశీలకులు జరిపిన అభిప్రాయ సేకరణలో కూడా ఎమ్మెల్యేలు, ప్రజలు సతీశన్‌కే మద్దతు ఇచ్చారు.

# దేశంలో చమురు కొరత లేదు

(మొదటి పేజీ తరువాయి)

కొనుగోళ్లు చేశాం. ఇకపై కూడా ఆ కొనుగోళ్లు కొనసాగుతాయి. చమురును ఏ దేశం నుంచి కొనాలనే నిర్ణయం పూర్తిగా మన వాణిజ్య ప్రయోజనాలపైనే ఆధారపడి ఉంటుంది. రష్యా చమురుపై అమెరికా ఆంక్షలు ఉన్నా, లేకపోయినా మన కొనుగోళ్లు కొనసాగుతాయి' అని పెట్రోలియం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ స్పష్టం చేశారు. సరఫరా లోటు లేకుండా దేశ అవసరాలను తీర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సుజాత శర్మ తెలిపార. ప్రస్తుతం దేశంలో ముడి చమురు కొరత లేదని స్పష్టం చేశారు. ఇరాన్‌తో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ రష్యా చమురుపై అమెరికా తాత్కాలికంగా ఆంక్షలు ఎత్తివేసిన సంగతి తెలిసిందే. ఆ గడువు మే 17వ తేదీతో ముగిసింది. ఈ నేపథ్యంలో రష్యా నుంచి చమురు సరఫరా ఆగిపోతుందనే ఆందోళనల నేపథ్యంలో కేంద్రం స్పష్టతనిచ్చింది.

# బుల్లెట్ వేగంతో రాయల్ ఎన్‌ఫీల్డ్ ఫ్యాక్టరీ

(మొదటి పేజీ తరువాయి)

తయారీ ప్ల'లాంట్ ఏర్పాటు చేయనున్నట్లు కంపెనీ ప్రతినిధులు వెల్లడించారు. ఈ ప్రాజెక్టును వేగంగా పూర్తి చేసి 18 నెలల్లోనే ఉత్పత్తి ప్రారంభించాలని సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణలో ప్రభుత్వం వేగంగా ముందుకెళ్తోందని సీఎం పేర్కొన్నారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ వంటి అంతర్జాతీయ స్థాయి సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెట్టడం రాష్ట్ర అభివృద్ధికి కీలకమని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ తయారీ యనిట్‌లో అత్యాధునిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆ కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ప్రధాన తయారీ ప్ల'లాంట్‌తో పాటు టెస్టింగ్ ట్రాక్, పరిశోధనా కేంద్రం, వెండార్ పార్క్ ఎకోసిస్టమ్ కూడా నిర్మించనున్నట్లు వెల్లడించారు. దీంతో రాష్ట్రంలో ఆటోమొబైల్ రంగానికి కొత్త ఊపు రానుందని భావిస్తున్నారు. ఈ ప్ల'లాంట్ ద్వారా ఏడాదికి సుమారు 9 లక్షల మోటార్ సైకిళ్ల ఉత్పత్తి చేయనున్నట్లు ఆ కంపెనీ ప్రతినిధులు తెలిపారు. అలాగే ఈ యనిట్ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 15 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. రాయల్ ఎన్‌ఫీల్డ్ త్వరలో 'ఫ్లైయింగ్ ప్లీ అ6' పేరుతో ఎలక్ట్రిక్ వేరియంట్ మోడల్‌ను కూడా మార్కెట్‌లోకి తీసుకురానున్నట్లు ఆ సంస్థ ప్రతినిధులు సీఎంకు వివరించారు. భవిష్యత్తులో ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో కూడా ఏపీ కీలక కేంద్రంగా మారే అవకాశం ఉందని ప్రతినిధులు పేర్కొన్నారు.

**నిర్ణీత గడువులోగా ప్రాజెక్టులు పూర్తి**

నిర్దేశిత గడువులోగా ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి కావాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశిం చారు. పోలవరం సహా సాగునీటి ప్రాజెక్టులను త్వర గా పూర్తి చేయాలన్నారు. ఇందుకు కార్యాచరణతో ముందుకు సాగాలన్నీరు. ఈ మేరకు ప్రాజెక్టులపై సోమవారం ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, సీఎస్ సాయి ప్రసాద్, ఉన్నతాధి కారులు పాల్గొన్నారు. నీటి నిర్వహణలో సాగునీటి సంఘాలతోపాటు ప్రజలను కూడా భాగస్వాములను చేసేలా చర్యలు చేపట్టాలని సీఎం దిశానిర్దేశ చేశారు. భూగర్భ జలాలను సద్వినియోగం చేసుకునేలా స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు.

# తొర్రూర్‌లో చదరపు గజం రూ.45,500

- బహదూర్‌పల్లిలో చదరపు గజం రూ.40,500
- రాజీవ్ స్వగృహ ఓపెన్ ప్లాట్ల విక్రయానికి మంచి స్పందన
- సుమారు రూ.83 కోట్ల మేర ఆదాయం రాక

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే18:

రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల్లో ఉన్న ఓపెన్ ప్లాట్ల కొనుగోలుకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తున్నది. ఎటువంటి వివాదాలు లేని, అన్ని వసతులతో అభివృద్ధి చెంది మంచి డిమాండ్‌తో ఫ్యూచర్ సిటీకి, అవుటర్ రింగ్ రోడ్ కు సమీపంలో రంగారెడ్డి, మేడ్చల్'మల్కాజిగిరి జిల్లాలలోని తొర్రూర్ (66 ప్లాట్లు), కుర్మల్ గుడ (11), బహదూర్ పల్లి (8) ప్రాంతాల్లో రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ కు చెందిన 85 ఓపెన్ ప్లాట్ల విక్రయానికి సోమవారం నాడు బహిరంగ వేలం నిర్వహించారు. పెద్ద అంబర్ పేట లోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్లో నిర్వహించిన బహిరంగ వేలంలో పాల్గొన్నబిడ్డర్లు చదరపు గజానికి నిర్దేశించిన దానికంటే అధిక మొత్తంతో ఈ ప్లాట్లను కొనుగోలు చేయడం విశేషం. ఈ ప్లాట్ల విక్రయం ద్వారా సుమారు రూ.83 కోట్ల మేర ఆదాయం వచ్చిందని రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి గౌతం తెలిపారు. తొర్రూర్ లే అవుట్ లో ప్లాట్ ను కొనుగోలు చేయడానికి బిడ్డర్లు పోటీలు పడుతూ గరిష్టంగా చదరపు గజం స్థలాన్ని రూ.45,500 (నలభైఐదు వేల అయిదు వందలు)కు వేలం పాటలో కొనుగోలు చేశారని ఎండి శ్రీ వి.పి.గౌతం తెలిపారు. ఓఆరఆర్, ఆదిభట్ల ఐటి క్యారిడార్ కు సమీపంలో ఉన్న తొర్రూర్ లో 200 '700 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న 66 ప్లాట్లకు (ఝనీబిబ) చదరపు గజానికి కనీస ధర 25 వేల రూపాయలుగా నిర్ధారించగా, సగటున రూ. 32,500 (ముప్పయి రెండు వేల అయిదు వందలు) ధర పలికిందన్నారు. తమకు నచ్చిన భూముల కోసం పోటీ పడుతూ బిడ్డర్లు ఒక దశలో ప్ల'లాట్ ను దక్కించుకోడానికి దాదాపు ఇరవైసార్లు రేట్లు పెంచారంటే ఇక్కడి భూములకున్న డిమాండ్ అర్ధంచేసుకోవచ్చు. అదే విధంగా ఎయిర్ పోర్టు, ఆర్సీఐకి దగ్గర్లో ఉన్న కుర్మల్ గుడ లో 200 నుంచి 400 చదరపు గజాల విస్తీర్ణంలోని ప్ల'లాట్లకు చదరపు గజం కనీస ధర 20 వేల రూపాయలుగా నిర్ణయించగా, గరిష్టంగా రూ.27,500 ధర పలికింది.అవుటర్ రింగ్ రోడ్ ను ఆనుకుని ఉన్న బహదూర్ పల్లి ప్రాంతంలో 200 నుంచి 1000 చదరపు గజాల విస్తీర్ణంలోని ప్ల'లాట్లకు కూడా మంచి ధర పలికింది. ఇక్కడ చదరపు గజం కనీస ధర 27 వేల రూపాయలుగా నిర్ణయించగా, వేలం పాటలో గరిష్టంగా రూ.40,500 (నలభైవేలు ఐదు వందల) రూపాయల ధర పలికింది. వేలం పాటలో సగటున ఈ భూములకు గజం రూ.33,800కు కొనుగోలు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పూర్తి పారదర్శకంగా నిర్వహించిన ఈ బహిరంగ వేలం విక్రయాల్లో పలు ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 150 మంది బిడ్డర్లు పాల్గొన్నారు.

# బండి భగీరథపై అదనపు సెక్షన్లు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే18:

పోక్సో కేసులో అరెస్టయిన బండి భగీరథ్‌పై పోలీసులు మరో సెక్షన్ అదనంగా చేర్చారు. బీఎనఎస్ 64(2)(ఓ) సెక్షన్‌ను నమోదు చేశారు. బాధితురాలిపై పలుమార్లు అత్యాచారం చేశాడనే ఆరోపణ లపై ఈ సెక్షన్ దర్యాప్తు అధికారులు జత చేశారు. దీనిప్రకారం నేరం రుజువైతే పదేళ్లకు మించి జైలు శిక్ష పడే అవకాశం ఉంది. ఒక్కోసారి జీవిత ఖైదు కూడా విధించవచ్చు. నెల 8న బాధితురాలైన మైనర్‌పై లైంగిక వేధింపులు జరిగాయంటూ ఆమె తల్లి పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వడానికి వెళ్లినప్పుడు.. పోలీసులు హైడ్రామా మధ్య సెక్షన్ 74, 75 ఆఫ్ బీఎనఎస్, సెక్షన్ 11 రెడ్ విత్ 12 ఆఫ్ పోక్సో యాక్ట్ 2012 మేరకు కేసులు నమోదు చేశారు. ఆ తరువాత బాధితురాలి నుంచి మహిళా అధికారులు వాంగ్మూలం తీసుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు బాధితురాలు నిజం చెప్పకుండా ఉండేలా ఒత్తిళ్లు తెచ్చారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో అన్ని వైపుల నుంచి ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగడంతో.. ప్రభుత్వం సోమవారం కూకట్‌పల్లి జోన్ డీసీపీ రితిరాజ్‌ను ప్రత్యేక దర్యాప్తు అధికారిగా నియమించింది. వెంటనే దర్యాప్తును చేపట్టిన రితిరాజ్ సోమవారం సాయంత్రం పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఘట న గురించి ఆరా తీశారు. అప్పటికే పోలీసులు బాధితురాలి నుంచి తీసుకున్న వాంగూల్మాన్ని పరిశీలించారు. అందులో స్పష్టత లేకపోవ డంతో మరింత లోతుగా దర్యాప్తు ప్రారంభించారు. మంగళ వారం నేరుగా బాధితురాలిని కలిసి జరిగిన విషయం తెలుసుకున్నారు. పోక్సో కేసు దర్యాప్తులో మహిళా అధికారులు ఫ్రెండ్లీ వాతావరణంలో బాధితురాలి నుంచి జరిగిన ఘటనకు సంబంధించిన అంశాలను సేకరించాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే రితిరాజ్ నేరుగా బాధితురా లి ఇంటికి వెళ్లి ఆమెతో చాలాసేపు మాట్లాడినట్లు తెలిసింది. బాధి తురాలు చెప్పిన విషయాలకు పోలీసులు కేసు నమోదు చేసిన సెక్షన్ల కు పొంతన లేని విషయాన్ని ఆమె గుర్తించారు. బాధితురాలు చేసిన ఆరోపణలు పోక్సో చట్టంలోని సెక్షన్ 5(1), 6ల పరిధిలోకి వస్తాయి. బాధితురాలిపై పలుమార్లు లైంగికదాడి జరిగినట్టు ఆరోపణలుంటే ఈ సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలని చట్టం సూచిస్తున్నది. బాధి తురాలు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా జరిగిన నేరం అత్యంత తీవ్రమైనదని గ్రహించిన డీసీపీ ఆ మేరకు కేసులో సెక్షన్లను అలర్ట్ చేయించారు. పోక్సో చట్టంలోని సెక్షన్ 5(1) రెడ్ విత్ 6ను జోడిం చారు. సెక్షన్ల ప్రకారం నేరం రుజువైతే.. నిందితుడికి 20 ఏండ్లకు తగ్గకుండా జైలు శిక్ష లేదా జీవిత ఖైదు విధించే అవకాశాలున్నాయ.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా క్రీడా, యువజన వారోత్సవాలు ప్రారంభం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే18:

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా క్రీడా,యువజన వారోత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఇందులో మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, ఏపీ జితేందర్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, మల్ రెడ్డి రాంరెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండి సోనీ బాలాదేవి తదితరులు పాల్గొన్నరు. ఎల్బీ స్టేడియం టెన్నిస్ కాంప్లెక్స్‌లో జరిగిన జుంబా కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 18 నుండి 23 వరకు రాష్ట్ర వ్యాప్తంగా యువజన మరియు క్రీడా వారోత్సవాలు ప్రారంభం అయ్యాయి. 5 కిలోమీటర్ల వాకథాన్ ను జెండా ఊపి మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, ఏపీ జితేందర్ రెడ్డి, శివసేన రెడ్డి, మల్ రెడ్డి రాంరెడ్డి ప్రారంభించారు.

# మ్యూజియాలు జీవన విధానానికి అద్దం పట్టే జ్ఞాన కేంద్రాలు

(మొదటి పేజీ తరువాయి)

కృష్ణారావు అన్నారు. ప్రపంచ వారసత్వ సంపదను రక్షించడం అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తుచేశారు. అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవం సందర్భంగా సోమవారం పబ్లిక్ గార్డెన్ లోని రాష్ట్ర మ్యూజియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మంత్రి జూపల్లి హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణలో పరమార జగద్దేవుని శాసనాలు, స్టకో స్కప్చర్స్ ఇన్ సెంటెనరీ మ్యూజియం అనే పుస్తకాలతో పాటు బ్రోషర్లను మంత్రి జూపల్లి ఆవిష్కరించారు. సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. ఒక దేశ గొప్పతనం, నాగరికత, సంస్కృతి, సాంప్రదాయాలు అన్నీ మ్యూజియాలు, వారసత్వ సంపద ద్వారానే భావితరాలకు చేరుతాయని అన్నారు. ఎటువంటి సాంకేతిక పరిజ్ఞానం, పరికరాలు లేని కాలంలో అద్భుతమైన కట్టడాలను మన పూర్వీకులు నిర్మించారని, వాటిని చూసి తరించక పోతే జీవితం సంపూర్ణం కాదని తెలిపారు.ామప్ప దేవాలయానికి ప్రపంచ వారసత్వ జాబితాలో స్థానం లభించడం తెలంగాణ చరిత్రకు అంతర్జాతీయ గుర్తింపును తీసుకువచ్చిందని, ఈ వారసత్వ కట్టడాలను ప్రపంచానికి పరిచయం చేయడం ద్వారా తెలంగాణను అంతర్జాతీయ పర్యాటక పటంలో మరింత ప్రతిష్టాత్మకంగా నిలపాలని ప్రభుత్వం సంకల్పించిందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం వారసత్వ సంపద పరిరక్షణ, మ్యూజియాల అభివృద్ధి, చారిత్రక కట్టడాల సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. చారిత్రక ప్రాంతాలు, పర్యాటక ప్రదేశాలలో స్థానిక యువతకు ఉపాధి కల్పించేందుకు, సందర్శకులకు మెరుగైన సమాచారం అందించేందుకు ప్రత్యేకంగా గైడ్ లకు శిక్షణ ఇవ్వనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. దీని కోసం రూ. 5 కోట్లు కేటాయిస్తామని చెప్పారు. పర్యాటక, సాంస్కృతిక శాఖ స్పెషల్ సీఎస్ వాణి ప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్ర పురావస్తు శాఖ ఆధ్వర్యంలో ఆర్కియాలజీ, మ్యూజియాలజీ రంగాల్లో నూతన కోర్సులను అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని వారసత్వ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వరల్డ్ మన్యూమెంట్ ఫండ్ బోర్డు మెంబర్ షాలిని భూపాల్, పర్యాటక అభివృద్ధి సంస్థ మెనేజింగ్ డైరెక్టర్ గౌతమి, పర్యాటక శాఖ డైరెక్టర్ లక్ష్మణ్ రంజిత్ నాయక్, పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున రావు, నిథమ్ డైరెక్టర్ వెంకటరమణ, కేంద్ర పురావస్తు శాఖ సూపరి'టనెండెంట్ నిఖిల్ దాస్, డెక్కన్ హెరిటేజ్ అకాడమి చైర్మన్ వేద కుమార్, ఇంటాచ్ (ఎఔTంఅఊ) కన్వీనర్ అనురాధ రెడ్డి, చరిత్రకారులు డా. ఈమని శివనాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఈ'గవర్నెన్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు

- తమిళనాడు అనుసరిస్తున్న విధానం అనుసరణీయం
- రాష్ట్రాలకు కేంద్ర కేబినేట్ కార్యదర్శి సోమనాథన్ సూచన

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే18:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సింపుల్ ఈ'గవర్నెన్స్ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వ కేబినెట్ సెక్రెటరీ డాక్టర్ టివి సోమనాథన్ ఆయా రాష్ట్రాల చీఫ్ సెక్రెటరీలను ఆదేశించారు. సోమవారం కేంద్ర కేబినెట్ సెక్రెటరీ తమిళనాడు ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ'గవర్నెన్స్ విధానాన్ని ఇతర రాష్ట్రాలు కూడా ఆయా రాష్ట్రాల్లో ఉన్న నిబంధనల మేరకు ప్రజలకు సరళతరమైన,మెరుగైన ప్రభుత్వ సేవలను అందించేందుకు ప్రయత్నించాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచించారు. సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ'గవర్నెన్స్ విధానాన్ని వివరించారు. ప్రజలకు పాదర్శకంగా సులభతరమైన పౌర సేవలను అందిస్తున్నామని, ఎప్పటికప్పుడు వివిధ విభాగాల వారీగా ఆన్‌లైన్‌లో డ్యాష్ బోర్డుల ద్వారా తెలియజేస్తున్నామన్నారు. మున్సిపల్, ఇండస్ట్రీస్, ఎడ్యుకేషన్, ఎనర్జీ, రెవెన్యూ తదితర శాఖల్లో ఈ'గవర్నెన్స్ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను వివరించారు. కేబినెట్ సెక్రెటరీ సిఎస్ కె.రామకృష్ణారావును ఈ'గవర్నెన్స్ విధానంపై అభినందించారు. తమిళనాడు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని కూడా అధ్యయనం చేసి ప్రజలకు ఎలాంటి ఆర్ధికభారం, ఇతర ఇబ్బందులు కలగకుండా రాష్ట్రంలో ఈ'గవర్నెన్స్ విధానాల్లో మార్పులు చేస్తామన్నారు. సమావేశంలో స్పెషల్ సిఎస్ నవీన్ మిట్టల్, ముఖ్యకార్యదర్శి యోగితారాణా, షీకాగోయల్, సెక్రెటరీలు రఘునందన్ రావు, ఇ.శ్రీధర్, అనితా రామచంద్రన్, హౌసింగ్ ఎం.డి వి.పి. గౌతం, సెర్పు సిఇఒ దివ్య, తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు





## గులాబీ కండువా కప్పిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి

- వివిధ పార్టీల విధానాలపై విరక్తితోనే బీఆర్ఎస్‌లోకి వలసలు
- కేసీఆర్ అభివృద్ధి, కార్తీక్ రెడ్డి శ్రమను చూసే చేరికలు: డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్
- కాటేదాన్ డివిజన్‌లో పార్టీ బలోపేతమే లక్ష్యం

మైలర్ దేవ్ పల్లి మే 18 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహం వ్యక్తమైంది. మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు, మాజీ మంత్రి పి. సబితా ఇంద్రా రెడ్డి మరియు రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి నేతృత్వంలో నియోజ కవర్గంలో భారీగా చేరికలు జరిగాయి. వివిధ రాజకీయ పార్టీల విధానాలపై విరక్తి చెంది, ఆయా పార్టీలకు చెందిన పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. సోమవారం కొంపల్లి జగదీష్ కృషి తో, రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుండి బీఆర్ఎస్ పార్టీ లో చేరినవారికి సబితా ఇంద్రా రెడ్డి మరియు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం: ఎస్. వెంకటేష్ఈ సందర్భంగా కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ మాట్లాడుతూ... మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అద్భుతమైన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, మరియు మన నియోజకవర్గ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి నిరంతర శ్రమను చూసే నేడు ఇతర పార్టీల నుంచి పెద్ద ఎత్తున నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. ఇతర పార్టీలలో కార్యకర్తలకు, ప్రజా సమస్యలకు విలువ లేకపోవడంతో, అక్కడి విధానాలపై విసిగిపోయి ప్రత్యామ్నాయంగా మన పార్టీని ఎంచుకున్నారు అని తెలిపారు. కాటేదాన్ డివిజన్ వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్టీని నమ్మి వచ్చిన ప్రతి ఒక్కరికీ అండగా ఉ ంటామని, రాబోయే రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, సబితమ్మ మార్గదర్శకత్వంలో, కార్తీక్ రెడ్డి నాయకత్వంలో కాటేదాన్ డివిజన్‌ను అభివృద్ధి పథంలో ముమ్ముం దుకు తీసుకెళ్తామని వెంకటేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాటేదాన్ డివిజన్ పరిధిలోని ముఖ్య నాయకులు రాము యాదవ్, మైసి రెడ్డి, సంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, అనిల్, సంతోష్, చిన్న ప్రదీప్, అశోక్ కుమార్, కార్తీక్ ముదిరాజ్ మరియు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# డీసీ సురేందర్ రెడ్డికి కాలనీ వాసుల వినతి

## - అంతర్గత రోడ్ల పనులు త్వరలో ప్రారంభిస్తామని హామీ

మైలర్ దేవ్ పల్లి, మే 18 ( వార్త వేదిక సూర్య ) :

కాలనీలోని అంతర్గత రోడ్ల రీలేయింగ్ పనులను త్వరితగతిన చేపట్టాలని కోరుతూ కాలనీ వాసులు డీసీ సురేందర్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. కాలనీలో రోడ్ల దుస్థితి కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.వినతిపై స్పందించిన డీసీ సురేందర్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి అంచనాల ప్రక్రియను వేగవంతం చేసి, అవసరమైన అనుమతులు త్వరలోనే మంజూరు చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కాలనీ సమస్యల పరిష్కారానికి సహకరించిన సాగర్ గౌడ్, గణేష్ రెడ్డి కి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# శంషాబాద్ తహసీల్దార్‌గా అమరలింగం బాధ్యతల స్వీకారం

మైలర్ దేవ్ పల్లి, మే 18 ( వార్త వేదిక సూర్య ) :



శంషాబాద్ మండల తహసీల్దార్‌గా అమరలింగం నేడు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు పారదర్శకంగా, వేగవంతమైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని అమరలింగం తెలిపారు. మండల పరిధిలో భూ సమస్యల పరిష్కారం, ప్రజా సేవల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి : సీఐటీయూ

నల్లగొండ బ్యూరో, మే 18 (వార్తా వేదిక సూర్య )



ఆశ వర్కర్లకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి యం.డి సలీమ్, డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్లగొండ మంత్రి క్యాంపు కార్యాలయంలో క్యాంప్ అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇస్తామని, ఇన్సూరెన్స్ సౌకర్యం 50 లక్షల రూపాయలు, మట్టి ఖర్చులకు 50,000 అర్హులైన ఆశ వర్కర్లకు ఏఎన్ఎంలుగా ప్రమోషన్లు కల్పిస్తామని తదితర అనేక హామీలు ఇచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా నెలనెల సక్రమంగా వేతనాలు కూడా ఇవ్వకుండా ఆశ వర్కర్ల ను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయంగా రావలసిన హక్కుల కోసం పోరాడుతుంటే పోలీసుల ద్వారా నిర్బంధాలు ప్రయోగించి ఆశ వర్కర్ల ఉద్యమాన్ని అణచివేసే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమతో జాబ్ చాట్ లో లేని అనేక రకాల పనులు చేయిస్తూ అదనపు పని భారాలను మోపుతు ఆశ వర్కర్ల అనారోగ్యాలకు కారణం అవుతున్నారని విమర్శించారు. దశల వారి ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా ఈరోజు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎమ్మెల్యే కి వినతిపత్రం ఇస్తున్నామని, తమ సమస్యల పరిష్కారం కాకపోతే పోరాటం ఉధృతం చేస్తామని తెలిపారు. ఇప్పటికైనా ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలన కోరారు. సమస్యలు పరిష్కరించనీయుడల జులైలో నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య జిల్లా సహాయ కార్యదర్శి అవుట రవీందర్ జిల్లా కమిటీ సభ్యులు పోలే సత్యనారాయణ గంజి రాజేష్ నల్గొండ పట్టణ తిప్పర్తి కనగల్లు మండలాల ఆశా వర్కర్లు కే స్వర్ణ, డి నిర్మల, ఎడవల్లి ప్రేమలత, సిహెచ్ వీరభద్రమ్మ ,గాదరి పూలమ్మ, హేమలత,సిహెచ్ అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# జనాభా గణన--2027 ఇండ్ల గణన కార్యక్రమాన్ని పరిశీలించిన నార్సింగి డిప్యూటీ కమిషనర్ టీ. కృష్ణ మోహన్ రెడ్డి



మైలర్ దేవ్ పల్లి, మే 18 ( వార్త వేదిక సూర్య ) :

భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జనాభా గణన--2027 కార్యక్రమంలో భాగంగా మొదటి విడత ఇండ్ల గణన కార్యక్రమం మే 11వ తేదీ నుండి ప్రారంభమై క్షేత్రస్థాయిలో కొనసాగుతోంది. ఈ కార్యక్రమాన్ని నార్సింగి డిప్యూటీ కమిషనర్ టీ. కృష్ణ మోహన్ రెడ్డి పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ అభివృద్ధి ప్రణాళికలకు జనాభా గణన ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం గణన సిబ్బందికి సరైన సమాచారం అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించి ప్రభుత్వానికి ఖచ్చితమైన వివరాలు అందించేలా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.అధికారులు గణన ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహిం చాలని డిప్యూటీ కమిషనర్ ఆదేశించారు. జనాభా గణన ద్వారా భవిష్యత్ సంక్షేమ పథకాల అమలుకు అవసరమైన సమాచారం ప్రభుత్వం సేకరిస్తుందని తెలిపారు

# నిషేధిత ఆక్సిటోసిన్ ఇంజెక్షన్ల విక్రయంపై టాస్క్ ఫోర్స్ దాడి

## - ఒకరు అరెస్ట్, 173 ఇంజెక్షన్లు స్వాధీనం

మైలర్ దేవ్ పల్లి, మే 18 ( వార్త వేదిక సూర్య ) :

హైదరాబాద్ కమిషనర్ టాస్క్ ఫోర్స్ శంషాబాద్ జోన్ బృందం నిషేధిత ఆక్సిటోసిన్ ఇంజెక్షన్లను అక్రమంగా కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి భారీ మొత్తంలో ఇంజెక్షన్లు స్వాధీనం చేసుకుంది.అరెస్ట్ చేసిన నిందితుడు అత్తేని కృష్ణ (45), రంగారెడ్డి జిల్లా మంఖాల్ గ్రామానికి చెందినవాడు. అతను డెయిరీ ఫామ్ నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. మరో ఇద్దరు నిందితులు ఖాలేద్ అలీ అలియాస్ ఛత్రు సింగ్, సురేష్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.నిందితుడి వద్ద నుంచి 173 ఆక్సిటోసిన్ ఇంజెక్షన్లు (43.250 లీటర్లు) స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.50 వేలుగా అంచనా వేశారు.పోలీసుల వివరాల ప్రకారం, సుమారు 15 సంవత్సరాల క్రితం అత్తేని కృష్ణ తన గ్రామంలో డెయిరీ ఫామ్ ఏర్పాటు చేసి, తుక్కుగూడలో శ్రీకృష్ణ క్యాటిల్ ఫీడ్ పేరుతో పశువుల దాణా దుకాణం నిర్వహి స్తున్నాడు. ఐదు నుంచి ఆరు సంవత్సరాల క్రితం ఖాలేద్ అలీతో పరిచయం ఏర్పడగా, అతను గుజరాత్ నుంచి నిషేధిత ఆక్సిటోసిన్ ఇంజెక్షన్లను తక్కువ ధరకు సరఫరా చేస్తున్నాడు. ఒక్కో బాటిల్‌ను రూ.50కి కొనుగోలు చేసి, స్థానిక డెయిరీ రైతులకు రూ.250 నుంచి రూ.300 వరకు విక్రయిస్తూ అక్రమ లాభాలు పొందు తున్నట్లు విచారణలో వెల్లడైంది.ఈ ఇంజెక్షన్లను గేదెలకు ఇచ్చి బలవంతంగా అధిక పాలు రాబట్టే ప్రయత్నం చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. తుక్కుగూడకు చెందిన సురేష్ అనే వ్యక్తి కూడా ఈ ఇంజెక్షన్లను తరచూ కొనుగోలు చేస్తున్నాడని గుర్తించారు.సమాచారం మేరకు శంషాబాద్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి నిర్వహించి అత్తేని కృష్ణను పట్టుకుని




ఇంజెక్షన్లను స్వాధీనం చేసు కున్నారు. అనంతరం నిందితుడిని పహాడీషరీఫ్ పోలీసులకు అప్పగించి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టారు. పరారీలో ఉన్న ఖాలేద్ అలీ, సురేష్ కోసం గాలింపు కొనసా గుతోంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఆక్సిటోసిన్ ఇంజెక్షన్ల అధిక వినియోగం వల్ల పశువుల్లో పునరుత్పత్తి సమస్యలు, గర్భాశయ ఒత్తిడి, మస్తిటిస్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. అలాగే ఈ పాలు తాగిన మనుషుల్లో హార్మోన్ల అసమతుల్యత, బాలికల్లో ముందస్తు యౌవనం, గర్భిణీలలో గర్భస్రావ ప్రమాదం వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు.ఈ దాడిని టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ కె. వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐలు శేషు, నాగరాజు తదితర సిబ్బంది పహాడీషరీఫ్ పోలీసులతో కలిసి నిర్వహించారు.

# కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి

## ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నల్లగొండ బ్యూరో, మే 18 (వార్తా వేదిక సూర్య )

నకిరేకల్ మండలం టేకులగూడెం, మరియు నకిరేకల్ టౌన్ మూసీ రోడ్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని సూచించారు. అదేవిధంగా కేంద్రాలలో తాగునీరు, టార్పాలిన్లు, హమాలీల సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని అధికారులకు తెలిపారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాల ప్రకారం వెంటనే కొనుగోలు చేసి ఎటువంటి ఆలస్యం లేకుండా మిల్లులకు



తరలించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.





# నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఉల్లాస్ కార్యక్రమంపై అవగాహన శిక్షణ

నల్లగొండ బ్యూరో, మే 18 (వార్తా వేదిక సూర్య )

కేంద్ర ప్రభుత్వం జాతీయ విద్యా విధానం (ఎన్.ఈ.పి--2020) లో భాగంగా ప్రతిష్టాత్మకం గా అమలు చేస్తున్న ఉల్లాస్ కార్యక్రమం ద్వారా పట్టణ ప్రాంతాలలో సంపూర్ణ అక్షరాస్యత సాధన కు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో ఆర్.పి లు, ఎస్.ఎల్.ఎఫ్ ఓబి లకు ఒకరోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేయర్ హాజరై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ఉల్లాస్ కార్యక్రమం ద్వారా మహిళలు, నిరక్షరాస్యులకు చదవడం, రాయడం మాత్రమే కాకుండా డిజిటల్ అక్షరాస్యత పై కూడా అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. స్మార్ట్ ఫోన్ల వినియోగం, ఆన్‌లైన్ బిల్లుల చెల్లింపు, బ్యాంక్ ఖాతాల నిర్వహణ, పొదుపు అలవాట్లు, ఏటీఎం వినియోగం వంటి అంశాలలో అవగాహన పెంపొందించడం ద్వారా మహిళలు ఆర్థికంగా,సామాజికంగా మరింత బలపడతారని పేర్కొన్నారు. ప్రతి మహిళ చదువుకుంటే ప్రతి కుటుంబం, ప్రతి కాలనీ, ప్రతి పట్టణం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని ఆమె అన్నారు.

మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ, ఉల్లాస్ కార్యక్రమం ద్వారా ప్రజలకు చట్టపరమైన అవగాహన, పౌర హక్కులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, పట్టణ ఆరోగ్య కేంద్రాల సేవల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. డి.డి. అనిల్ కుమార్ మాట్లాడుతూ, ఆర్థిక క్రమశిక్షణ ప్రతి కుటుంబానికి అత్యంత అవసరమని తెలిపారు. బ్యాంకు ఖాతాలు తెరవడం, పొదుపు అలవాట్లు పెంపొందించడం, ఏటీఎం వినియోగం,ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండటం వంటి అంశాలపై సమగ్ర శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. డి.ఎం.సి శివాజీ మాట్లాడుతూ.. ప్రతి మహిళ అక్షరాస్యురాలిగా మారడం ద్వారానే సమాజంలో సంపూర్ణ అక్షరాస్యత సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆర్.పిలు మరియు ఎస్.ఎల్.ఎఫ్ సభ్యుల కు ఉ ల్లాస్ కార్యక్రమ లక్ష్యాలు, అమలు విధానం మరియు ప్రజల్లో అవగాహన కల్పించే అంశాలపై విస్తృతం గా శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి. శరత్ చంద్ర , డి.డి. అనిల్ కుమార్, డి.ఎం.సి శివాజీ , టి.ఎం.సి శ్రీనివాస్, సి.ఓలు, సి.ఎల్.ఆర్.పిలు, ఆర్.పిలు మరియు ఎస్.ఎల్.ఎఫ్ ఓబిలు పాల్గొన్నారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో అక్రమ డిప్యుటేషన్లపై గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్‌కు ఫిర్యాదు

## - తక్షణ విచారణ జరిపి, అక్రమ డిప్యుటేషన్లు రద్దు చేస్తామని శ్రీ వి. సర్వేశ్వర్ రెడ్డి సానుకూల హామీ



దేవరకొండ మే 18 ( వార్తా వేదిక సూర్య ):-

రైట్ టు ఇన్ఫర్మేషన్ సేవా సొసైటీ (ఆర్టీఐఎస్ఎస్) జాతీయ అధ్యక్షుడు కె. బాబురామ్ నాయక్ ఆధ్వర్యంలో ఈరోజు హైదరాబాద్‌లోని గిరిజన సంక్షేమ శాఖ కమిషనరేట్ కార్యాలయంలో అడిషనల్ డైరెక్టర్ శ్రీ వి. సర్వేశ్వర్ రెడ్డి ని కలిసి, నాగర్‌కర్నూల్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల్లో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న అక్రమ, అశాస్త్రీయ డిప్యుటేషన్లపై రాతపూర్వక ఫిర్యాదు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ జాతీయ అధ్యక్షుడు కె. బాబురామ్ నాయక్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లా గిరిజన సంక్షేమ అధికారి (డిటిడిఓ) నిబంధనలను పూర్తిగా పక్కనబెట్టి, కొందరు ఉపాధ్యాయుల వ్యక్తిగత అనుకూలతల కోసం (కన్వీనియన్స్) అక్రమంగా డిప్యుటేషన్లు ఇస్తూ గిరిజన విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారని మండిపడ్డారు. జిల్లా అధికారి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, కొందరు ఉపాధ్యాయులకు వారి సొంత అనుకూలతలను బట్టి డిప్యుటేషన్లు ఇవ్వడం వల్ల కొన్ని పాఠశాలల్లో ఒకే సబ్జెక్టుకు చెందిన ఇద్దరు ముగ్గురు ఉపాధ్యాయులను వార్డెన్లుగా లేదా అదనపు సిబ్బందిగా ఒకే దగ్గర కేటాయించడం జరుగుతోందని, ఇలా అవసరానికి మించి ఒకే చోట సిబ్బందిని ఉంచడం వల్ల ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అవడమే కాకుండా, పరిపాలనా లోపం స్పష్టంగా కనిపిస్తోందని ధ్వజమెత్తారు.

ఈ అశాస్త్రీయ డిప్యుటేషన్ల కారణంగా జిల్లాలోని మరికొన్ని పాఠశాలల్లో అసలు సబ్జెక్ట్ ఫ్యాకల్టీ లేకుండా పోయారని, దీనివల్ల కొన్ని స్కూళ్లు మూతపడే (క్లోజ్డ్) పరిస్థితికి వచ్చాయని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులకు స్కూల్ అసిస్టెంట్లు అందుబాటులో లేకపోవడం వల్ల వారి ఫలితాలు తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉందని, రెగ్యులర్ ఉపాధ్యాయులను వార్డెన్ల పేరుతో వేరే చోట్లకు పంపడం వల్ల విద్యా వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిందని నిరసన వ్యక్తం చేశారు. దీనితో పాటు కల్వకుర్తి, జంగంరెడ్డిపల్లి, మన్ననూర్, ఉడిమిల్ల, చెంచుగూడం, లింగాల, నార్లాపూర్, లింగాల, మన్ననూర్ వంటి బాలికల పాఠశాలల్లో కేవలం మహిళా సిబ్బంది ఉండాలన్న నిబంధనను పక్కన పెట్టి, పురుష సిబ్బందిని కొనసాగించడం విద్యార్థినుల భద్రతకు ముప్పుగా మారిందని, ఈ అక్రమ కేటాయింపులపై వెంటనే విచారణ జరిపి మహిళా సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధికారి నిబంధనలను పక్కన పెట్టి, కేవలం పక్షపాత ధోరణితోనే పోస్టింగ్స్ ఇస్తున్నారని, ఈ అక్రమ డిప్యుటేషన్లన్నింటినీ రద్దు చేసి, ఉపాధ్యాయులను తక్షణమే వారి అసలు పోస్టింగ్ స్థానాలకు పంపినప్పుడే గిరిజన విద్యార్థులకు విద్యాపరంగా న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు.

'ఆర్టీఐఎస్ఎస్' ప్రతినిధులు సమర్పించిన ఈ లోతైన ఫిర్యాదుపై గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ శ్రీ వి. సర్వేశ్వర్ రెడ్డి గారు అత్యంత సానుకూలంగా స్పందించారు. నివేదికలోని అన్ని అంశాలను నిశితంగా పరిశీలించిన ఆయన, గిరిజన విద్యార్థుల విద్యతో మరియు బాలికల భద్రతతో ఆడుకుంటే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని స్పష్టం చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో జరిగిన ఈ అక్రమ డిప్యుటేషన్లు మరియు కేటాయింపులపై తక్షణమే లోతైన విచారణ జరిపిస్తామని, విధివిధానాలను ఉల్లంఘించిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారికంగా హామీ ఇచ్చారు. అలాగే నిబంధనలకు విరుద్ధంగా ఉన్న అక్రమ డిప్యుటేషన్లను తక్షణమే రద్దు చేసి, ఉపాధ్యాయులు ఎక్కడైతే నియమించబడ్డారో అక్కడే విధులు నిర్వహించేలా ఉత్తర్వులు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. అడిషనల్ డైరెక్టర్ గారి సానుకూల స్పందనపై హర్షం వ్యక్తం చేస్తూనే, ఒకవేళ గిరిజన బిడ్డల విద్యా హక్కులను రక్షించడంలో నిర్లక్ష్యం వహించి విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తే కమిషనరేట్ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున నిరసన తెలపాల్సి వస్తుందని బాబురామ్ నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 'ఆర్టీఐఎస్ఎస్' ముఖ్య ప్రతినిధులు, సొసైటీ సభ్యులు మరియు గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మజ్జిగ పంపిణీ తో పేదల దాహార్తిని తీర్చడం అభినందనీయం



## కే ఎంపీ హెల్పింగ్ హాండ్స్ సంస్థ సేవలు అభినందనీయం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి

దేవరకొండ మే 18 (వార్తా వేదిక సూర్య ):-

కొండమల్లేపల్లి పట్టణంలో కేఎంపి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రంలో దాతల సహకారంతో ప్రతిరోజు మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమన్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణానికి చెందిన ధనలక్ష్మి ట్రేడర్స్ యజమాని బండారు శ్రీకాంత్ చలివేంద్రానికి 100 కేజీల పెరుగు వితరణ చేసి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శ్రీకాంత్ ను ఘనంగా సన్మానించారు. ఎండలు రోజురోజుకు మండుతుండడంతో మజ్జిగ పంపిణీ వద్ద ప్రజల రద్దీ పెరుగుతూ ఉంది. దీనికి తగ్గట్టు దాతలు ముందుకు వచ్చి ప్రతిరోజు మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయం. కే ఎంపీ హెల్పింగ్ హాండ్స్ సంస్థ సేవలు విస్తరించాలని ఈ సందర్భంగా వేమన్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో కేఎంపి ఎల్పీ హాండ్స్ నిర్వాహకులు ఏరుకొండ రాము, కూన భానుచందర్,దాచేపల్లి నరేందర్, అల్లంపల్లి విజయ్, పి సైదులు, అందుగుల పరమేష్ తదితరులు పాల్గొన్నారు

# 'సైమ' ఎన్ఆర్ఐ సెల్ అధ్యక్షురాలిగా గోలి నవ్యరెడ్డి నియామకం



నల్లగొండ బ్యూరో, మే 18 (వార్తా వేదిక సూర్య )

సౌత్ ఇండియా మీడియా అసోసియేషన్ (సైమ) అంతర్జాతీయ ఎన్ఆర్ఐ సెల్ అధ్యక్షురాలిగా అట్లాంటాకు చెందిన ప్రముఖ ప్రవాస భారతీయురాలు, తెలంగాణలోని నల్లగొండ జిల్లా వాస్తవ్యులు గోలి నవ్య రెడ్డి నియమితులయ్యారు. అమెరికాలోని అట్లాంటా నగరంలో ఆదివారం ఘనంగా జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో 'సైమ' ఫౌండర్ ప్రెసిడెంట్ నకిరేకంటి స్వామి ఆమెకు అధికారికంగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండర్ ప్రెసిడెంట్ నకిరేకంటి స్వామి మాట్లాడుతూ.. 'సైమ' కార్యకలాపాలను ప్రపంచవ్యాప్తంగా విస్తరించడమే ప్రధాన లక్ష్యంగా ఈ ఎన్ఆర్ఐ సెల్‌ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. నవ్య రెడ్డి నేతృత్వంలో ఈ విభాగం అంతర్జాతీయ స్థాయిలో బలోపేతం అవుతుందని, ఆమె తన వృత్తిపరమైన అనుభవంతో బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. తమపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతలను అప్పగించినందుకు గోలి నవ్య రెడ్డి 'సైమ' యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సౌత్ ఇండియన్ మీడియా ప్రతినిధులను, ప్రవాస భారతీయులను ఒకే తాటిపైకి తెస్తూ అసోసియేషన్ ఆశయాల సాధనకు శరవేగంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అమెరికాలోని పలువురు ప్రవాస భారతీయులు, ప్రముఖులు, మీడియా ప్రతినిధులు పాల్గొని నవ్య రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.



# నవ్య మృతి ఎంతో బాధాకరం..

## ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నల్లగొండ బ్యూరో, మే 18 (వార్తా వేదిక సూర్య )

నార్కెట్‌పల్లి మండలం చెర్వుగట్టు గ్రామానికి చెందిన గడుసు నవ్య అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నవ్య మృతి ఎంతో బాధాకరమని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ అండగా ఉంటామని పేర్కొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖమాత్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కలిసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ మే 18 ( వార్తా వేదిక సూర్య ):-



హైదరాబాద్ లో నేడు సోమవారం రోజున ఐటి మరియు శాసనసభ వ్యవహారముల శాఖ మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారిని సెక్రటేరేట్ లోని వారి కార్యాలయంలో దేవరకొండ నియోజకవర్గం శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ మరియు వారి తనయుడు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు నేనావత్ దేవరన్ నాయక్ మర్యాద పూర్వకంగా కలిశారు

# బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మహాధర్నా

## కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

దేవరకొండ మే 18 (వార్తా వేదిక సూర్య )





నల్లగొండ జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లు చేయాలంటూ,, నల్లగొండ కలెక్టరేట్ ముందు మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు మహా ధర్నా లో పాల్గొని, జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేసిన బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, , బిఆర్ ఎస్ పార్టీ నల్గొండ జిల్లా మాజీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ మాజీ ఎమ్మెల్యేలు డా.గాదరి కిశోర్ కుమార్, ఎన్.భాస్కర్ రావు, చిరుమర్తి లింగయ్య, కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీ లింగయ్య యాదవ్, రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నర్సింహ రెడ్డి, కృష్ణా రెడ్డి, రేగట్టే మల్లికార్జున రెడ్డి, ప్రసన్నరాజ్, మాజీ మున్సిపాలిటీ చైర్మన్ మందడి సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు



# వంగూరు వెంకటరామయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎంపీపీ పార్వతీ చందు నాయక్

దేవరకొండ మే 18 (వార్తా వేదిక సూర్య ):-

గుడిపల్లి మండలంలోని మాదాపురం గ్రామానికి చెందిన వంగూరు వెంకటేశ్వర్లు తండ్రి వెంకటరామయ్య గారు మృతి చెందిన విషయం తెలుసుకొని నేడు వారి స్వగృహానికి చేరుకుని వారి భౌతికకాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన చందంపేట మండల మాజీ ఎంపీపీ పార్వతీ చందు నాయక్

# భాణవత్ దాస్య నాయక్ మృతి చాల బాధాకరం : కేతావత్ భిల్యా నాయక్

దేవరకొండ మే 18 (వార్తా వేదిక సూర్య )



చందంపేట మండల పరిధిలోని పెద్ద మునిగల్ గ్రామానికి చెందిన భాణవత్ దాస్య నాయక్ మృతి చెందిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ పెద్ద మునిగల్ గ్రామానికి చేరుకొని దాస్య నాయక్ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రవి నాయక్ మోతిలాల్ పాండు తావు రవి సక్రు, జైపాల్ నాయక్ నాగార్జున తదితరులు పాల్గొన్నారు

# పెండ్లిపాకుల చెరువులో మహిళ మృతి

దేవరకొండ మే 18 ( వార్తా వేదిక సూర్య )



ఈరోజు అనగా తేదీ 18. 5.2026 రోజున గుడి తండా గ్రామ పక్కన గల పెండ్లిపాకుల చెరువులోహామహిళ శవం ఉంది అని సమాచారం రాగా అక్కడికి వెళ్లి విచారణ చేయగా మృతురాలు కారోబార్ తండాకు చెందిన నేనావత్ నానకు భర్త దేశ్య వయసు 55 సంవత్సరం కులం ఎస్టి లంబాడా వృత్తి వ్యవసాయం గ్రామం కారాభారతం అను ఈమె మతిస్థిమితం సరిగా లేక గత ఏడు నెలల క్రితం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి నుంచి 27. 10. 2025 రోజునహెళ్లిపోయింది. ఇట్టి విషయంపై దేవరకొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు అయ్యింది. మృతురాలు భర్త దేశ్య మృతురాలు యొక్క చీర దుస్తులు మరియు మెడలో మంగళసూత్రం జుట్టును గుర్తించి తన భార్యగా తెలిపినాడు.గుడితండ గ్రామస్తుల వాంగ్మూలం ప్రకారం చనిపోయినా ఈ మహిళ తప్పిపోయిన మూడు రోజుల తర్వాత గుడి తండా గ్రామంలో కనపడింది అని తెలిపినారు. మృతురాలు గుడితండ గ్రామంలోహతిరుగుతూ గ్రామ పక్కన ఉన్న చెరువులో ప్రమాదవశాత్తు కాలుజారి పడి చనిపోయినట్లుగా తెలుస్తుంది. మృతురాలి సరైన మరణ కారణం తెలుసుకోవడం గురించి పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించనైనది గుడి తండా గ్రామ పంచాయతీ కార్యదర్శి మద్ది నరేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించ నైనది

# అధికారులు చర్యలు తీసుకోవాలి

**భూదాన్ పోచంపల్లి, మే 18 ( వార్త వేదిక సూర్య )**

మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్ లో భక్తతుకారం భజన మండలి లో పూజ కార్యక్రమాలు నిర్వహించక పలు దేవాలయాల మీద అపవాదు వస్తున్నదని , దేవాదాయశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ధూప దీప నైవేద్య అర్చక సంఘం ప్రతినిధులు నరసింహమూర్తి , సురేష్ శర్మ, చెరుపల్లి చేతన్ , చెరుపల్లి భాస్కర్ లు డిమాండ్ చేశారు. సోమవారం భూదాన్ పోచంపల్లి లో వారు మాట్లాడుతూ దేవాదాయశాఖ ధూప దీప నైవేద్యం పథకం కింద మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్ లో చెన్నకేశవ స్వామి దేవాలయశీ, వీరాంజనేయ స్వామి , భక్తాంజనేయ స్వామి ( పెరుమాళ్ల ) దేవాలయం , పోచంపల్లి లోని హనుమాన్ దేవాలయం , మల్లికార్జున స్వామి దేవాలయం ( నారాయణగిరి )లో పలు దేవాలయాలు నిత్యం అర్చన, పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు . పని చేసే అర్చకులకు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వాలని , సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పనిచేయని వారి పై తగిన చర్యలు చేపట్టాలని కోరారు.

# అర్హులైన పద్మశాలి చేనేత కార్మికుల కి జియో ట్యాగ్ నంబర్ కేటాయించాలి

**ఆత్మకూరు (ఎం), మే 18 (వార్త వేదిక సూర్య):**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలంలోని అర్హులైన ప్రతి ఒక్క పద్మశాలి చేనేత కార్మికులకు జియో ట్యాగ్ నెంబర్,మోత్కూర్ చేనేత సహకార సంఘంలో సభ్యత్వం కల్పించాలని కోరుతూ మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు ఎలగందుల మహేష్,ప్రధాన కార్యదర్శి గాడిపల్లి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ జియో టాగ్ నెంబర్ చేనేత సహకార సంఘంలో సభ్యత్వం లేకపోవడం వలన చాలామంది నిరుపేద చేనేత కార్మికులు ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారని తెలిపారు. మోత్కూర్ చేనేత సహకార సంఘంలో నూతన సభ్యత్వాలు ఇవ్వకుండా కొంతమంది అడ్డుకుంటున్నారని వారిపై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘం నాయకులు రేగోటి పాండురంగం తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను త్వరగా పరిష్కరించాలి



ఉట్నూర్, మే 18 : వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని ఉ ట్నూర్ ఐటీడీఏ పీవో మం ద మకరంద్ అన్నారు. సోమవారం పీవో క్యాంప్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంద్రవెల్లి మండలంలోని పాతగూడ గ్రామానికి చెందిన గేడం రాములు తనకు బోర్‌వెల్ మంజూరు చేయాలని, మంచిర్యాల జిల్లా కోటపల్లికి చెందిన సౌంద ర్య ఆశ్రమ పాఠశాలలో ఉ ద్యోగం కల్పించాలని, ఉట్నూర్ మండలంలోని చిక్రంగూడ గ్రామానికి చెందిన సోయం రాధాబాయి గొర్రెల లోన్ మంజూరు చేయాలని, వాంకిడి మండలం సర్కెపల్లికి చెందిన భీంరావు సోలార్ పంపుసెట్ మంజూరు చేయాలని, ఆదిలాబాద్ మండలంలోని పీహెచ్‌సీ కాలనీకి చెందిన శ్రీనివాస్ ఇల్లు మంజూరు చేయాలని, సాత్నాల మండలంలోని మెడిగూడ గ్రామానికి చెందిన శ్యాంసుందర్ తమ గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలని అర్జీలు పెట్టుకున్నారు. అలాగే వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజనులకు తమకు ఆర్‌వోఎఫ్ఆర్ పట్టాలు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, స్వయం ఉపాధి పథకాలు, వ్యవసాయ, రెవెన్యూ సమస్యల పరిష్కారానికి అర్జీలు పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిద శాఖల అధికారులు, సిబ్బంది, అర్జీదారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు





## మొయినాబాద్ మండల మున్సిపాలిటీలో హిమాయత్ నగర్ గ్రామం లో మైనార్టీ సోదరులు కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

**మొయినాబాద్ మున్సిపాలిటీ మే 18 (వార్త వేదిక సూర్య)**

మొయినాబాద్ మున్సిపాలిటీ హిమాయత్ నగర్ గ్రామంలో సవిత ఇంద్ర రెడ్డి గారి నాయకత్వం కోరుకుంటున్న చేవెళ్ల నియోజకవర్గ ప్రజలు రవి యాదవ్ అధ్యక్షతన చేవెళ్ల నియోజకవర్గంలో మొయినాబాద్ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీకి రోజురోజుకు పెరుగుతున్న ప్రజాభిమానానికి నిదర్శనంగా, మండలంలో కాంగ్రెస్, పార్టీలకు చెందిన సీనియర్ నాయకులు సలీం ఖాన్ సమక్షంలో మైనార్టీ సోదరులు భారీ సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది పలువురు ప్రముఖ నాయకులు, సలీం ఖా న్, ఇబ్రహీం, వీరాజ్ ఖాన్, ఇమ్రాన్, అలీమ్, ఖాజా ఖాన్, ముజఫర్, రహమత్, కరం, ముస్తఫా, అహ్మద్, బాబా, ఆజా ఖాన్, సమజ్ ఖాన్, గౌస్ ఖాన్, ఇలియాత్ ఖాన్, నిషార్ ఖాన్, అటిట్యూ ఆటిట్యూ, పర్వీద్, ఎన్విన్, అంజాద్, పర్వీద్, అజ్జు, అప్రోచ్, నజీర్, సయీమ్, ఇర్ఫాన్, జుబేర్, షకీల్, ఫయుం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మహేశ్వరం శాసనసభ్యురాలు మాజీ మంత్రివర్యులు సబితా ఇంద్రారెడ్డి గారు వారికి గులాబీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి , మండల అధ్యక్షులు దారెడ్డి వెంకటరెడ్డి , కొత్త నరసింహారెడ్డి , శ్రీహరి యాదవ్ , రావుఫ్ , నరోత్తం రెడ్డి , మొర శ్రీనివాస్ , అంజయ్య గౌడ్ , కృష్ణారెడ్డి , శ్యామ్ రావు హిమాయత్ నగర్ గ్రామ అధ్యక్షుడు రాజు గౌడ్ పాల్గొన్నారు అనంతరం సబిత ఇంద్ర రెడ్డి మాట్లాడుతూ:బిఆర్ఎస్ పార్టీతోనే నిజమైన అభివృద్ధి సాధ్యం. ప్రజల ఆశయాలకు న్యాయం చేయగల శక్తి బిఆర్ఎస్‌కే ఉంది. రాబోయేది మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమే" రావడం ఖాయమని అన్నారు .ఇక కాంగ్రెస్ పార్టీపై మండిపడుతూ, "హామీలు ఇవ్వడంలో ముందుండే కాంగ్రెస్, వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సబితమ్మ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సమస్యలు పరిష్కరించండి సారూ..

## మండుటెండలో వచ్చి దరఖాస్తులు ఇచ్చిన జనం

**ఆదిలాబాద్, మే 18(వార్త వేదిక సూర్య) :**

ఆదిలాబాద్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుంచి జనం భారీగా తరలివచ్చారు. మండుటెండను లెక్క చేయకుండా ప్రజావాణికి వచ్చి దరఖాస్తులు అందజేశారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయించు కోవడానికి క్యూ కట్టారు. భూ సమస్యలు, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, ఇతర సమస్యలపై దరఖాస్తులు అందించారు. ప్రజలు ఇచ్చిన దరఖాస్తులు పరిశీలించిన అధికారులు సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.తెలంగాణ సమాచారం

కూలీరేట్లు పెంచాలి ..

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సీడబ్ల్యూసీ గోదాముల్లో అన్‌లోడింగ్ హమాలీ చార్జీలు పెంచాలంటూ కూలీలు ప్రజావాణిలో కలెక్టర్‌కు దరఖాస్తు ఇచ్చారు. మార్క్‌ఫెడ్ గోదాములు, ప్రైవేటులో హమాలీ ఛార్జీలు సంచికి రూ.8.50 చెల్లిస్తున్నారని, సీడబ్ల్యూసీ గోదాముల్లో కేవలం రూ.3.20 చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఈ గోదాముల్లో అన్‌లోడింగ్ చేయడానికి 54 మంది కూలీలు ఉన్నారని, తక్కువ ఛార్జీలు చెల్లించడం వల్ల తాము నష్టపోతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం పంటల సీజన్ కొనసాగుతున్న దని, జిల్లాలోని వివిధ మార్కెట్ యార్డుల్లో ప్రభుత్వం కొనుగోలు చేసిన మక్క, జొన్న పంటల వందలాది సంచులను గోదాముల్లో అన్‌లోడింగ్ చేస్తున్నట్లు తెలిపారు. ఇతర హమాలీలతో సమానంగా తమకు కూలీ రెట్లు పెంచాలని వారు కోరారు.

# ఉపాధితో పేదోడికి గౌరవం

## వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్. యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలు రామన్నపేటలో ప్రారంభం.

**రామన్నపేట మే 18 (వార్తా వేదిక సూర్య)**

ప్రస్తుత సమాజంలో పేదోడికి ఉపాధితోనే గౌరవం లభిస్తుందని అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్ పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలు సోమవారం రామన్నపేట మండల కేంద్రంలో ప్రారంభమయ్యాయి. సుభాష్ సెంటర్లో ఏర్పాటు చేసిన సభలో వ్యాకాస రాష్ట్ర కమిటీ సభ్యులు జిల్లెల్ల పెంటయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో వెంకట్ మాట్లాడుతూ ఎర్రజెండా సహకారంతో పేదోడి పక్షాన నిలబడుతూ ఉపాధి హామీ చట్టాన్ని అమల్లోకి వచ్చిన తర్వాత ప్రతి పేదోడికి ఆర్థిక భరోసా, గౌరవం పెరిగిందన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తామంటే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. గల్లి నుంచి ఢిల్లీ వరకు పోరాటం చేసి ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం కాకుండా పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ పెత్తందారులకు ఉడుగం చేస్తూ పేదలకు కూలీలకు అండగా ఉన్న చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నినట్లు చెప్పారు. ఉపాధి హామీ చట్టం అమలులో కాగిత రహిత హాజరు పట్టికను అమలు చేసేందుకు సెల్ఫోన్లను వాడుతున్న తరుణంలో నెట్వర్క్ రాక ఉపాధి కూలీలు ఇబ్బంది పడుతూ ఆంధ్రాలో రోడ్డుపై హాజరు వేయించుకునేందుకు నిలబడ్డ కూలీలపై ప్రమాదకరంగా టిప్పర్ దూసుకొచ్చి ఐదుగురిని చంపేసిన ఘటన చోటుచేసుకుందని ఈ ప్రమాదం ప్రభుత్వ హత్య అని పేర్కొన్నారు. ఫేస్ క్యాప్సరింగ్ వలన కొందరికి హాజరు పడడం మరికొందరికి లేకపోవడం ఇబ్బందికర పరిస్థితి ఏర్పడిందని వెంటనే ఈ పరిస్థితిని మార్చేసి పాత పద్ధతిన కాగితాలపై హాజరును ప్రవేశపెట్టాలని రెండు పూటల హాజరును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.




ఉపాధి హామీలు కొత్త కొత్త పద్ధతులు తెచ్చి ఉపాధిని దూరం చేసేందుకు ఎత్తుగడలు వేస్తున్నారని చెప్పారు.

కొత్త చట్టాన్ని అమలు చేస్తూ కొండనాలుకకు మందు వేసి ఉన్న నాలుకను తొలగించినట్లు పేదలకు ఉపాధి మెరుగుపరిచేందుకు కొత్త చట్టం తేవాలి తప్ప ఉపాధిని అడిగినప్పుడు కూలీలకు ఇవ్వకుండా నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎప్పుడు చెప్తే అప్పుడు చేసే విధంగా 60 రోజులు పనిని నిషేధించి . పెత్తందారులకు అనుకూలంగా చట్టం అమలులోకి వస్తుంది అని పేదలందరూ ఐక్యంగా పోరాటం చేసి తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న ఉపాధి హామీ చట్టం పనిచేయని వాడికి అనుకూలంగా మారబోతుందన్నారు. పాత చట్టాన్ని అమలు చేయాలని కొత్త చట్టం తీసుకొస్తే నరేంద్ర మోడీని గద్దె దించేంతవరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. రోజువారి కూలి 600 రూపాయలు ఉండాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకునేందుకు క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తిగా ఆగస్టు 9న జైల్ భరో కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా చేపట్టినట్లు ప్రకటించారు. ఉపాధి హామీ పథకం ద్వారా పేదలకు సమాజానికి ఊరికి లాభం చేకూరుతుందన్నారు. ఉపాధి హామీ పథకం అమలు అయినా తర్వాత సౌకర్యం పెరిగింది, వలసలు పెరిగాయి, సమాజంలో గౌరవం పెరిగిందని అందుకే పాత పద్ధతిన ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తే పెత్తందారులకు పెట్టుబడిదారులకు వలసలు పెరిగి సౌకర్యంగావంతంగా ఉంటుందని పన్నాగం పన్నుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

మహిళల కోసం పేదల కోసం బడుగు బలహీన వర్గాల కోసం ఎర్రజెండా పోరాటం చేస్తుందని పేద పక్షాన నుంచి కేవలం ఎర్రజెండ అని పేర్కొన్నారు. నరేంద్ర మోడీ పొదుపు మంత్రం పాటించాలని హైదరాబాదులో జరిగిన సభలో చెప్పడం వెనక మతలవేంటి పేదలు త్యాగాలు చేయాలే సంపన్నులు ఇంకా డబ్బులు సంపాదించుకోవాలి అనే విధంగా ఉందన్నారు. ఆదాని అంబానీలు లక్షల కోట్లు సంపాదించుకుంటుంటే పేదలు ఏమి లేని వారు ఉన్న వాటిని త్యాగం ఎలా చేస్తారని ఆదాని అంబానీ ల నుంచి లక్షల కోట్లు తీసుకొని పేదలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఎర్రజెండా ఆధ్వర్యంలో పేదలకు ఉపాధి కలగాలి భూమిలేని వారికి భూమి కోసం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గోదాములలో నిండి ఉన్న ధాన్యాన్ని పేదలకు ప్రస్తుతం ఇచ్చే 6 కిలోల బియ్యం కి బదులుగా 10 కిలోలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయలేదని పేదలకు 10 కిలోల బియ్యం అమలు చేయకుంటే గోదాములపై దాడి చేసి ప్రతి పేదవాడికి క్వింటాళ్లకొద్ది ధాన్యాన్ని పంపిణీ చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే గల్లి నుంచి ఢిల్లీ వరకు పోరాటాలు చేసి సాధించుకుంటామని అన్నారు. ఈ మహాసభలో రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశ య్యా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులు తిరుగుడు మల్లికార్జున్, ఆహ్వాన సంఘం అధ్యక్షులు పూరెల్ల నరసింహ చారి, మునిపంపుల సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు, ప్రకాశ జిల్లా సహాయ కార్యదర్శి సిరపంగి స్వామి, కందుల హనుమంతు, మల్లారి అంజయ్య ఎన్ పి ఆర్ డి జిల్లా కార్యదర్శి ఉపేందర్ ప్రజానాట్య మడలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు

గంటే పాక శివకుమార్, ఇర్లపల్లి ముత్యాలు సిఐటియు జిల్లా ఉ పాధ్యక్షులు గొరిగి సోములు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మేడి ముకుందా, ఐద్వా మండల అధ్యక్షురాలు జంపాల అండాలు తదితరులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్డినే ఆ మహిళకు ఆశ్రయం

ఈ నెల 17న వార్త వేదిక సూర్య "దిన పత్రిక వార్త"కు.స్పందించిన పోలీసులు

ఆ మహిళను చౌటుప్పల్ అమ్మ అనాధ.ఆశ్రయమయానికి తరలింపు



**మోత్కూరు, మే 18 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని చెరువు కట్ట (శ్రీకాంతాచారి) చౌరస్తా ప్రాంతంలో ఓ మహిళ పబ్లిక్ టాయిలెట్ ను ఆశ్రమంగా మార్చుకొని జీవనం సాగిస్తున్న చిత్రం నేటి సమాజానికి అద్దం పడుతుందని అనే వార్త శీర్షికను ఈనెల 17న వార్తా వేదిక సూర్య దినపత్రికలో ప్రచురితమైంది. ఈ వార్తకు సోమవారం స్థానిక పోలీసులు స్పందించారు. మహారాష్ట్రకు చెందిన మనిషా బాయి ఎక్కడో దారి తప్పి ఏడాది క్రిందట మోత్కూరుకు చేరుకుంది. ఏడాదికాలంగా ఇక్కడే పబ్లిక్ టాయిలెట్స్ తన ఇల్లుగా మార్చుకొని ఏడాదికాలంగా జీవన ప్రయాణం సాగిస్తుంది...ఆమె దయనీయ స్థితిని "వార్త వేదిక సూర్య" దినపత్రిక ద్వారా వెలుగులోకి వచ్చింది. సోమవారం మోత్కూరు వెంకటేశ్వర్లు స్పందించి ఇక్కడి పోలీసులు అనాధ ఉంటున్న ఆమెను జిల్లాలోని చౌటుప్పల్ లో అమ్మ అనాధ ఆశ్రమానికి సురక్షితంగా తరలించారు. అనాధను వెలుగులోకి తీసుకువచ్చిన లివార్త వేదిక సూర్య ప్రతినిధి"ని పలువురు అభినందించారు.




## పెట్రోల్, గ్యాస్ ధరల పెంపు నిర్ణయాన్ని కేంద్రం వెనక్కి తీసుకోవాలి

- యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి,కౌన్సిలర్ వెంకన్న గౌడ్



**మోత్కూరు,మే 18 (వార్త వేదిక సూర్య):** పెంచిన పెట్రోల్, డీజిల్,, వాణిజ్య ఎల్పీజీ గ్యాస్ ధరల పెంపు నిర్ణయాన్ని వెంటనే ఉప సంహరించుకోవాలని యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి, కౌన్సిలర్ కారుపోతుల వెంకన్న గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టి 12 ఏళ్లలో నిరంతరం పెట్రోల్ డీజిల్ పెంచుతూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. ఈ పెట్రోల్, డీజిల్,,వాణిజ్య ఎల్పీజీ ధరల పెంపు వల్ల మధ్యతరగతి కుటుంబాలు, చిరు వ్యాపారులు, హోటళ్లు,రవాణా కార్మికులు, రైతులు, దినసరి కూలీలు నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రవాణా ఖర్చులు పెరగడం వల్ల ప్రతి నిత్యవసరల వస్తువులు ధర స్వయం చాలకంగా పెరిగి ద్రవ్యోల్బణం మరింత అధికమవు తుందన్నారు. ప్రజల ప్రయోజనాల కంటే ఆదాయం వసూళు ,,ఎన్నికల రాజకీయాల పైనే బిజెపి ప్రభుత్వం దృష్టి పెట్టిందని విమర్శించారు. ఈ వైఫల్యానికి పెట్రోలియం మంత్రి వెంటనే బాధ్యత వహించి ధరల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకొనేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు..

## రైతుబంధు డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందుల గురిచేస్తున్న.బ్యాంక్ అధికారులపై.చర్యలు తీసుకోవాలి



**మోత్కూరు మే 18 ( వార్తా వేదిక సూర్య):** క్రాప్ లోను రెన్యువల్ చేసుకుంటేనే ప్రభుత్వం జమ చేసిన రైతుబంధు డబ్బులను ఇస్తామని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అధికారులు త్రీవ ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండలంలోని ముశిపట్ల గ్రామానికి చెందిన రైతు బుషిపాక బుచ్చి రాములు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ మోత్కూరు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో ఏడాదిన్నర క్రితం ఒక లక్ష రూపాయలు క్రాప్ లోన్ తీసుకొని సంవత్సరం గడిచి పోయిందని రెన్యువల్ చేసుకోలేదని దీంతో తన అకౌంట్ ను ఫ్రీజ్ చేశారని తెలిపారు. ప్రభుత్వం జమ చేసిన రైతుబంధు డబ్బులు ఇవ్వమంటే క్రాప్ లోన్ రెన్యువల్ చేసుకుంటేనే రైతుబంధు డబ్బులు ఇస్తామని బ్యాంక్ మేనేజర్ ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. రైతుబంధు క్రింద జమ చేసిన డబ్బులు. రూ 6000 కాగా, క్రాప్ లోన్ రెన్యువల్ కోసం 21 వేలు కట్టాల్సి వస్తుందన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో రైతులకు ఏలాంటి అన్యాయం జరగనివ్వమని అంటూనే ఇలా రైతు బంధు ఫ్రీజ్ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ విషయంపై సోమవారం జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ కూడా వాట్సప్ ద్వారా ఫిర్యాదు చేశానని తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తనను ఇబ్బందులు గురి చేస్తున్న ఆ బ్యాంకు అధికారులపై చర్యలు తీసుకొని, తన అకౌంట్ లో రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిన రైతుబంధు డబ్బులను ఇప్పించాలని కోరారు.

## మాజీ ఎంపీపీ పూస బాల నరసింహను కలిసిన మాల సంఘం



**రామన్నపేట: మే 18 (వార్తా వేదిక సూర్య)** రామన్నపేట మండల పరిధిలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన మాల సంఘం నాయకులు రామన్నపేట మాజీ ఎంపీపీ పూస బాల నరసింహను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలోని పలు సమస్యల గురించి వివరించారు. ముత్యాలమ్మ గుడి విస్తరణ పనులు, గుడి దగ్గరికి బాట, విద్యుత్ స్తంభాల ఏర్పాటు గురించి కోరారు. మాజీ ఎంపీపీ పూస బాల నరసింహ సానుకూలంగా స్పందించి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారని మాల సంఘం నాయకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బందెల క్రిస్టఫర్,కోలుకులపల్లి చంద్రయ్య, మహేశ్ మల్లయ్య, భూతం భిక్షం, భూతం కుమారస్వామి, మహేష్ రవీందర్,భాజ నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# గుబులు రేపుతున్న గుండె పోటు

- బెంబేలెత్తుతున్న సామాన్యులు..
- జాగ్రత్తలు పాటించాలంటున్న వైద్యాధికారులు..



**మోత్కూరు మే 14 (వార్త వేదిక సూర్య):** గుండె పోటెత్తుతోంది. హార్ట్ ఎటాక్ గుబులు రేపుతోంది. కార్డియాక్ అరెస్ట్ కలవరం పెడు తోంది. రెప్పపాటులో విలువైన ప్రాణలు గాలిల్లో కలిసిపోతోంది. ఇటీవల గుండెపోటు మరణాల సంఖ్య పెరిగిపోతోంది. ఈ విపరీతమైన పరిస్థితి సామాన్యులకు బెంబేలెత్తుతోంది. యాదాద్రి జిల్లా వ్యాప్తంగా గుండె పోటుతో మరణిస్తున్న వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది. నియంత్రణ లేని ఆహారపు అలవాట్లు యాంత్రిక జీవనశైలి ఈ దుస్థితి కారణమని వైద్య నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. అధిక పొగాకు ఉత్పత్తుల వినియోగం,హై కోలె స్ట్రాల్ హై బీపీ తదితర కారణాలతో తననాళాలు మూసుకుపోవడం, గుండెకు రక్త సరఫరా జరగకపోవడం వల్లే హార్ట్ ఎటాక్ సంభవిస్తోందని వైద్య నిపుణులు చెబుతున్నారు. అయితే హార్ట్ ఎటాక్ వచ్చే ముందు సాంకేతాలేమిటి, సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలేమిటి అన్న అంశం ఆసక్తికరంగా మారింది. వయసుతో సంబంధం లేకుండా 6 ఏళ్ల నుండి 60 ఏళ్ల దాకా అందరిలోనూ ఈ హార్ట్ ఎటాక్ సంభవిస్తుండటం పట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది.. హార్ట్.ఎటాక్ లక్షణాలు. చాతిలో నొప్పి, గుండె బరువెక్కడం, మెడ కండరాలు, దవడల్లో నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఊపిరాడకపోవడం, ఒళ్ళు చల్లబడిపోవడం వంటి లక్షణాలు గుండె నొప్పితో సంభవిస్తాయని వైద్యులు చెబుతున్నారు. హార్ట్ ఎటాక్ కు కారణాలు. పొగాకు ఉత్పత్తుల వినియోగం హార్ట్ ఎటాక్ ప్రధాన కారణమని అధ్యయనాలు చెబుతున్నాయి. అదే విధంగా హై కొలెస్ట్రాల్, హై బీపీ,అధిక మొత్తంలో ఉప్పు వినియోగం, నిద్రలేమి ,ఓబేసిటీ, డయాబెటిస్ తదితర అంశాలు ఈ హార్ట్ ఎటాక్ కారణమని వైద్య నిపుణులు చెబుతున్నారు. హార్ట్ ఎటాక్ అరెస్టుకు వ్యత్యాసం .హార్ట్ ఎటాక్ కు వచ్చిన వారిని కొంత సమయం వరకు ప్రాణాలు కాపాడగలిగే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. అయితే కార్డియాక్ అరెస్ట్ లో మాత్రం మనిషిని కాపాడ గలిగే అవకాశాలు తక్కువనేనని అంటున్నారు. హార్ట్ ఎటాక్ ఎలా వస్తుంది. . ప్రధానంగా శరీరంలో గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ఫోన్ చెయ్ రక్తనాళాలు మూసుకుపోవడం వల్ల హార్ట్ ఎటాక్ సంభవిస్తుందని వైద్యశాస్త్రం చెబుతోంది. నాలాలు మూసుక పోవడం వల్ల సరఫరాలు అంతరాయం ఏర్పడి గుండె వేగం మందలిస్తుంది. హార్ట్ ఎటాక్ వచ్చినప్పుడు సిపిఆర్ చేస్తే... సిపిఆర్ అంటే కార్డియో పల్మనరీ రిససిటేషన్ ఎవరికైనా గుండెపోటు వచ్చినప్పుడు కృత్రిమ శ్వాసను అందిస్తూ చాతీని ఒక క్రమ పద్ధతిలో నొక్కడం ద్వారా గుండెను యధావిధిగా పని చేయించడమే సిపిఆర్ విధానం. నివారణకు చర్యలు ......సమతుల ఆహారం తీసుకోవడం వల్ల గుండెపోటుకు నివారించవచ్చని వైద్యశాస్త్రం చెబుతోంది.. మసాలాలతో కూడిన మాంసాహారం, ఆయిల్ ఫుడ్, జంక్ ఫుడ్,ఫాస్ట్ ఫుడ్ దూరంగా ఉండటంతో పాటు సరైన నిద్ర స్ట్రెస్ కు గురికాకుండా ఉండటంవల్ల గుండె జబ్బులు నివారించవచ్చని చెబుతోంది.

### డైట్ నియమాలను పాటించాలి

- డి.ఎం.హెచ్ ఓ. మనోహర్.



గుండె జబ్బులను నివారించేందుకు ప్రతి ఒక్కరు సమతూల ఆహారం తీసుకోవాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. జంక్ ఫుడ్, ఆయిల్ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్ లకు దూరంగా ఉండాలి. మసాలాలతో మాంసాహారాలకు దూరంగా ఉండాలి. ఆల్కహాల్ వినియోగం తగ్గించాలి, గుండెపోటు లక్షణాలు కనిపిస్తే వీలైనంత త్వరగా వైద్యులను సంప్రదించాలి.

# బక్కారెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**మోత్కూరు, మే 18 ( వార్త వేదిక సూర్య):** పేద వర్గాల కోసం నిరంతర కృషి చేసిన సిపిఐ రాష్ట్ర నాయకులు దివంగత కొనతం బక్కారెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాశికంటి లక్ష్మీ నర్సయ్య లు పిలుపునిచ్చారు. బక్కారెడ్డి 16వ,వర్ధంతి సందర్భంగా స్థానిక కె.ఆర్.భవన్ లో సోమవారం సిపిఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బక్కారెడ్డి భూస్వామ్య కుటుంబంలో జన్మించి భారత కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై, విద్యార్థి,యువజన సంఘాలలో క్రియాశీలక పాత్ర పోషించి విద్యార్థి,యువజన నిరంతరం పోరాటాలు నిర్వహించాలని గుర్తు చేశారు. విద్యార్థి దశ నుంచి అంచలంచేలుగా సిపిఐ ప్రాంతీయ కార్యదర్శిగా, జిల్లా కార్యవర్గ సభ్యులుగా, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఉమ్మడి నల్లగొండ జిల్లా సంఘం జిల్లా అధ్యక్షులుగా ఎదిగారని పేర్కొన్నారు. బక్కా ఆధ్వర్యంలో ఈ ప్రాంతానికి బునాదిగాని కాల్వ ద్వారా రైతాంగానికి సాగు, త్రాగునీరు అందించాలని అనేక మార్లు పాదయాత్రలు బైక్ ర్యాలీలు నిర్వహించారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, సహాయ కార్యదర్శి పులకరపు మల్లేశం, పట్టణ కార్యదర్శి బోయిని ఉప్పలయ్య, గీత పని వారాల సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య, బీసీ హక్కుల సాధన సమితి మండల అధ్యక్ష, కార్యదర్శులు పెండెం వెంకటేశ్వర్లు, పోచం కన్నయ్య, తాపీ సంఘం పట్టణ అధ్యక్షులు ఎండి పాషా, స్థానిక నాయకులు తాడూరి లక్ష్మీ నర్సయ్య, ఎడ్ల ఆనంద్,జంగ లింగం, బొడ్డుపల్లి వెంకన్న, ఎండి అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల వలయంలో ఆర్టీసీ బస్టాండ్

- తిరగని ఫ్యాన్లు, , చుక్క నీరు లేని కుళాయిలు

**రామన్నపేట మే 18 (వార్తా వేదిక సూర్య)** యాదాద్రి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతుంది. కనీస సౌకర్యాలు లేక ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు బస్సుల కోసం అని ఆర్టీసీ బస్టాండ్ కు చేరుకుంటే కనీస సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నపరిస్థితి ఉంది . సకాలంలో బస్సులు రాక గంటల తరబడి బస్టాండ్ లో వేచి ఉండాల్సిన పరిస్థితి ఉంది. అసలే ఎండాకాలం ఆపై ఉక్కు పోతా. ఫ్యాన్లు ఉన్నప్పటికీ తిరగకపోవడం మరికొన్ని చెడిపోవడం అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. బస్టాండ్ లో కూర్చోవాలంటే ఎండ తాపానికి బలి కావాల్సిందే. కనీసం మంచినీటి దాహం తీర్చుకోవడానికి సైతం నీటి సౌకర్యం లేదు. ఎండాకాలంలో మంచినీటి సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత కూడా ఆర్టీసీ అధికారులు విస్మరించారు.

**చుక్క నీరు లేని కుళాయిలు**

ప్రయాణికుల కోసం కనీస సౌకర్యాలైన మంచినీరు ఫ్యాన్లు మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాల్సిన ఆర్టీసీ అధికారులు.



ఇవేమీ పట్టించుకోకుండా గాలికి వదిలేశారు. కనీసం కులాయిలలో లేకపోవడం బాధాకరం అని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా యంగెస్ట్ వార్డ్ మెంబర్ జన్మదిన వేడుకలు



**రామన్నపేట , మే 18 (వార్తా వేదిక సూర్య)** పట్టణం 8వ వార్డు మెంబర్ అబ్దుల్ వహీద్ ముహమ్మద్ (అంజద్) 23 వ పుట్టిన రోజు సందర్భంగా ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు శ్రీ వేముల వీరేశం గారు శాలువాతో సత్కరించి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల్ ప్రెసిడెంట్ సిరిగిరెడ్డి మల్ల రెడ్డి గారు, గంగుల వెంకట్ రాజి రెడ్డి గారు, పూస బాలకిషన్ గారు, పట్టణ అధ్యక్షులు జమీరొద్దీన్ గారు, ఎండీ అక్రమ్ గారు, గుత్త నర్సి రెడ్డి గారు, రామన్నపేట సర్పంచ్ గరిక సత్యనారాయణ, ఉప సర్పంచ్ మొటే రమేష్, వార్డ్ సభ్యులు మొటే మహేష్, కొమ్ము శేఖర్, కొమ్ము రామస్వామి, గోదాసు పృథ్విరాజ్,అజార్, పాలుగోన్నారు.

### 29, 30, 31 రోజులలో యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో

# రాష్ట్ర శిక్షణ తరగతులు జయప్రదం చేయండి

**రామన్నపేట, మే 18 (వార్తా వేదిక సూర్య)** రామన్నపేట మండలం తుమ్మలగూడెం గ్రామం సమావేశం నిర్వహించి అనంతరం కరపత్రం విడుదల చేయడం జరిగింది ఈ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉ పేందర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రామన్నపేట మండలం రామన్నపేట టౌన్ తుమ్మలగూడెం గ్రామంలో వికలాంగుల సమస్యలు పరిష్కారం కావాలని ఈ మండల ంలో వికలాంగుల సర్టిఫికెట్ వచ్చి మూడు సంవత్సరాలు గడిచిన పెన్షన్ వచ్చే పరిస్థితి లేదు . ఎందుకంటే గవర్నమెంట్ బడ్జెట్ లేదని వికలాంగులు ఇబ్బంది పెడుతున్న ఇప్పటికి డబ్బులు ఇచ్చే పరిస్థితి లేదు వెంటనే కొత్త పెన్షన్ డబ్బులు ఇవ్వాలని రామన్నపేట మండలంలో వికలాంగుల అయి ఉన్న సదరం సర్టిఫికెట్లు రాక చాలామంది ఉన్నారు వెంటనే వాళ్లకు కొత్తగా సదరం సర్టిఫికెట్ తోపాటు యూ డి ఐ డి కార్డు అమలు చేయాలి వికలాంగులకు ఐదు శాతం కలిగి ఉన్న రామన్నపేట మండలంలో వికలాంగులు ఇంద్రమ్మ ఇల్లు రావడం లేదు వెంటనే వికలాం గులు ఇండ్లు కట్టించాలని ఇండ్లు స్థలం లేనివా రికి స్థలం ఇచ్చి ఇల్లు కట్టేయాలి రామన్నపేట మండలంలో వికలాంగులకు ఉపాధి లేక ఇబ్బంది పడుతున్న ఉపాధి హామీ పథకంలో కూలి దొరుకుతుందని ఆశ ఉన్న చేద్దామంటే కూలి పనులు పెట్టే పరిస్థితి లేదు ఇప్పటికైనా ఉ పాదామి పథకం లో గతంలో 150 రోజులు పని కల్పించే అవకాశం వచ్చింది ఇప్పుడు పని కల్పించే పరిస్థితి లేదు వెంటనే వికలాంగులకు వాళ్లు చేసే పని సపరేట్గా పనిచేసేటట్టు పని కల్పించాలి ఉపాధి హామీ పథకంలో 150 రోజులు పని కల్పించి రోజుకు 600 రూపా యలు కూలి ఇవ్వాలని కొత్త జాబ్ కార్డులు వికలాంగులకు వెంటనే ఇవ్వాలి రాష్ట్రంలోని వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి పోరాటాల కార్యాచరణను రూపొందించడం కోసం ఈనెల 29 30 31 తేదీలలో యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో రాష్ట్ర శిక్షణ తరగతులు తో రాష్ట్ర సదస్సు నిర్వహించడం జరుగు తుందని తెలియజే యడం జరిగింది. అందుకోసం జిల్లా వ్యాప్తంగా 17 మండలాల నుండి పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని పిలుపు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రామన్నపేట మండల కార్యదర్శి గిరికల లింగస్వామి మండల ఉపాధ్యక్షులు నాగు నరసింహ రామన్నపేట టౌన్ నాయకులు పాలశం పరుశురాం సువి కిష్టయ్య లావణ్య మాంకాలమ్మ చిన్నోజు శ్రీనివాస్ చారి తుమ్మలగూడెం గ్రామం ఉపాధ్యక్షులు నర్సోజి కట్ట పవన్ బందల రామచంద్రం రాములు అమల లాలమ్మ కొంపగొని పిసమ్మ లింగమ్మ గంగమ్మ తదితరులు పాల్గొన్నారు



యాదాద్రి భువనగిరి
సంపుటి : 1 సంచిక : 352
వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి
మంగళవారం ,
మే 19, 2026

# కొండపోచమ్మ సాగర్ కాల్వలను డి ఈ నాగరాజు పరిశీలించారు



**తుర్కపల్లి ,మే 18 ( వార్తా వేదిక సూర్య)** మండలం లోని కొండాపూర్ గ్రామం నుండి వెళు_న్న కొండపోచమ్మ సాగర్ కాల్వలను సోమవారం నీటిపారుదల శాఖ అధికారులు డి ఈ నాగరాజు ఏఈ లావణ్య పరిశీలించారు ఈ సందర్భంగా వారు కొండాపూర్ గ్రామం నుండి కాలినడకన తిరుగుతూ తిరుమలాపూర్ గ్రామం చెరువు వరకు పరిశీలించారు కొండాపూర్ తిరుమలపూర్ వీరారెడ్డిపల్లి గ్రామాల చెరువులను కాల్వల ద్వారానే నీటిని నింపేందుకు శాశ్వత ప్రణాళికలను తయారు చేసి చెరువులను నీటితో నింపి ఇక్కడి ప్రాంతానికి రైతులకు సాగు నీటి నీ అందించేందుకు శాశ్వత ప్రణాళికాలు తయారు చేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ రవికాంత్ తిరుమలాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వంగ నారాయణ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ సీనియర్ నాయకుడు దొనికెన వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు

# ఫిట్ అండ్ యాక్టివ్ తెలంగాణ

**- 3 కే రన్ కార్యక్రమం నిర్వహించిన**

**- మండల ప్రజా పరిషత్ అభివృద్ధి పంచాయతీ అధికారి రవీందర్ రెడ్డి**



**మహేశ్వరం మే 18 వార్త వేదిక సూర్య** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో మహేశ్వరం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి పంచాయతీ అధికారి రవీందర్ రెడ్డి, ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం భాగంగా ఫిట్ అండ్ యాక్టివ్ తెలంగాణ : మారథాన్ ఒ ఫిజికల్ లిటరసీ యువతలో ఆరోగ్య చైతన్యం, క్రీడాస్ఫూర్తి, శారీరక దృఢత్వం మరియు జట్టు భావన పెంపొందించుటకు నిర్వహించబడుతున్న ప్రత్యేక కార్యక్రమానికి గ్రామ ప్రజలు, యువత, విద్యార్థులు మరియు క్రీడాభిమానులు. పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి పంచాయతీ అధికారి రవీందర్ రెడ్డి. మహేశ్వరం గ్రామ పంచాయతీ కార్యదర్శి సుజాత. గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్. ఉప సర్పంచ్ జోరల రమేష్. తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్. అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి. శివగంగా ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగల్ల లాజర్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా. బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కటికల మహేందర్ ముదిరాజ్. గ్రామపంచాయతీ సభ్యులు పోల్కం కిష్టమ్మ శ్రీశైలం. వత్తుల శాలిని సన్నీ కుమార్. ఆకుల వీరి బాబు. సున్నం సప్న కృష్ణ. జటావత్ రూకేష్ నాయక్. పిఎసిఎస్ డైరెక్టర్లు పోల్కం బాలయ్య. కడమోని ప్రభాకర్. శివగంగా ఆలయ కమిటీ డైరెక్టర్ పేయ్యల దేవేందర్. మహేశ్వరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కర్రెల రాములు ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షులు గదగూటి హరికృష్ణ ముదిరాజ్. బిఆర్ఎస్ మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మిద్దింటి సిద్దు. గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్ శేఖర్. కంప్యూటర్ ఆపరేటర్ రాజు నాయక్. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం గ్రామ 10 వ వార్డు ఇంచార్జ్ కాకి మల్లేష్ ముదిరాజ్. 11 వ వార్డు ఇంచార్జ్ గదగుటి జంగయ్య ముదిరాజ్. గ్రామ పెద్దలు అల్లే రవి. కాకి యాదగిరి ముదిరాజ్. మహమ్మద్ ముస్తాక్ కదిరి. మిద్దింటి ప్రభాకర్. కటికల శంకర్ ముదిరాజ్. దుద్దు కృష్ణ యాదవ్. కటికల మైసయ్య ముదిరాజ్. ఎల్జి శ్రీశైలం. గుర్రం సత్తయ్య. గగనం ఆంజనేయులు. మహేశ్వరం గ్రామ యువకులు మిద్దింటి సిద్దు. లడ్డు నాయక్. నిమ్మగూడెం దయానంద్ గౌడ్. బొమ్మల పైన మహేష్ బాబు. గాజుల రాజు. టి నరేందర్ జి. వద్ది శ్రీశైలం తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా జరుపుకున్నారు,షేక్ హాజీ బాబా, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శితదితరులు పాల్గొన్నారు.

# క్రీడల వల్ల మానసిక ఉల్లాసం

**- పోతర్ల సాంబయ్య యాదవ్ బాక్స్ క్రికెట్ గ్రౌండ్ ప్రారంభోత్సవం చేసిన పలువురు నాయకులు**





**మహేశ్వరం మే18 వార్త వేదిక సూర్య**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో పోతర్ల సాంబయ్య యాదవ్ బాక్స్ క్రికెట్ గ్రౌండ్ ప్రారంభోత్సవం మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్. ఉప సర్పంచ్ జోరల రమేష్. మహేశ్వరం గ్రామా మాజీ సర్పంచ్ మాజీ ఎంపిటిసి సభ్యులు గంగపుత్ర సంఘం రాష్ట్ర నాయకులు కూన యాదయ్య. తెలంగాణ పద్మశాలి సంఘం వైస్ చైర్మన్ కర్నాటి మనోహర్. పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోతర్ల అంబయ్య యాదవ్. మహేశ్వరం గ్రామ మాజీ సర్పంచ్ స్వర్ణగంటి ఆనందం. మహేశ్వరం గ్రామ పెద్దలు గోపాల్ రెడ్డి. ఇంద్రకంటి నరసింహా గౌడ్. మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మొహమ్మద్ అబ్దుల్ జావిద్. అల్లే బిక్షపతి. గ్రామపంచాయతీ సభ్యులు ఆకుల వీరీ బాబు. సున్నం సప్న కృష్ణ. పిఎసిఎస్ డైరెక్టర్ కడమోని ప్రభాకర్. శివగంగా ఆలయ కమిటీ డైరెక్టర్ పోతర్ల తిరుపతయ్య యాదవ్. ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్. మహేశ్వరం గ్రామ ఎంపిటిసి మాజీ సభ్యులు పోతర్ల సుదర్శన్ యాదవ్. మండల్ కో ఆప్షన్ మాజీ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ. గంగారం గ్రామ మాజీ సర్పంచ్ వీర్య నాయక్. మన్సాన్పల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ నరసింహ యాదవ్. సేవాలాల్ దేవాలయ కమిటీ చైర్మన్ సీతారాం నాయక్. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షుల ం బంగారుగల్ల లాజర్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా. బిఆర్ఎస్ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షుడు కటికల మహేందర్ ముదిరాజ్. బిఆర్ఎస్ మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మిద్దింటి సిద్దు .బిజెపి మండల ప్రధాన కార్యదర్శి వనంపల్లి శ్రావణ్ కుమార్. బజరంగ్దళ్ అధ్యక్షులు భీమన పల్లి రాజేష్. ముదిరాజ్ సంఘం మహేశ్వరం మండల అధ్యక్షులు కాకి కుమార్ ముదిరాజ్. కురుమ సంఘం మహేశ్వరం గ్రామ అధ్యక్షులు మిద్దింటి యాదగిరి. కాంగ్రెస్ పార్టీ 10 వ ఇంచార్జ్ కాకి మల్లేష్ ముదిరాజ్. 11 వ వార్డు ఇంచార్జ్ గదగుటి జంగయ్య ముదిరాజ్.

గ్రామ పెద్దలు అల్లే రవి. ఎన్ టి వీరప్ప. ఇంద్రకంటి అంజయ్య గౌడ్. పులిగిల్ల రాజ చారి. గుర్రం బిక్షపతి. కటికల మైసయ్య ముదిరాజ్. గుర్రం బాలయ్య. గ్రామ యువకులు పోతర్ల సందీప్ యాదవ్. పెద్దమ్మ శ్రీకాంత్. శశి కాంత్ రెడ్డి.కూన వెంకటేష్. పోతర్ల దినేష్ యాదవ్. పోతర్ల శ్రీకాంత్ యాదవ్. సందుల ఆనంద్. లడ్డు నాయక్. పి ఎస్ వై ప్రొప్రైటర్ బబ్లు యాదవ్. పోతర్ల వారి కుటుంబ సభ్యులు తదితరులు హాజరై ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు,

# వడ్లు కొనుగోలు చేసి రైతులను ఆదుకోండి

**తెలంగాణ రైతు సంఘం డిమాండ్**

**వలిగొండ, మే 18 ( వార్తా వేదిక సూర్య)**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని మొగిలిపాక వడ్ల కొనుగోలు కేంద్రాన్ని రైతు సంఘం మండల అధ్యక్షులు మొగిలిపాక గోపాల్ కార్యదర్శి కందడి సత్తిరెడ్డి గ్రామ సర్పంచి జడిగ్గ బుచ్చయ్య సందర్శిం చడం జరిగింది. వారు మాట్లాడుతూ మొగిలిపాక వడ్ల కొనుగోలు కేంద్రానికి రైతులు ధాన్యం తెచ్చి దాదాపు 40 రోజులు అయినది కాంటలు ప్రారంభించి 20 రోజులు అయినది అయినా ఇప్పటికీ కేవలం 30 శాతం ధాన్యమే కొనుగోలు చేయడమైనది. ఇలాగే కొనసాగితే ఇంకా 40 రోజుల వరకు కూడా ధాన్యం పూర్తి కాదు రోజుకు ఒక్క లారీ మాత్రమే కేంద్రానికి వస్తుంది. అకాల వర్షాలు సంభవిస్తే రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. రైతులు పెట్టుబడి పెట్టి ఆరు నెలలు పంట పండిస్తే అమ్ముకోవడానికి మూడు నెలల సమయం పడుతుంది. ఇది చాలా దుర్భరమైనటువంటి పరిస్థితి ఇలాంటి పరిస్థితులను ఎప్పుడు కూడా చూడలేదు. ఒక్క మొగిలిపాక కేంద్రమే కాదు మండల వ్యాప్తంగా ఇదే పరిస్థితి కొనసాగుతోంది. కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే వడ్లు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జక్కా రాఘవరెడ్డి గుండెపోరి నర్సింహ రైతులు మొగిలిపాక జాంగిర్ జరిగే శ్రీశైలం బొలుగుల కుమారు శ్యామల నరేష్ సరిసీమ లక్ష్మమ్మ పప్పు



అనిత మొగిలిపాక దానయ్య వై లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యోగా ఫిట్నెస్ వల్ల ప్రతి ఒక్కరికి మానసిక ప్రశాంతత : సర్పంచ్ నవీన్

**మహేశ్వరం మే 18 వార్త వేదిక సూర్య**

మహేశ్వరం మండల కేంద్రంలో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రతీష్టాత్మకముగా చేపట్టిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగముగా మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్,అధ్వర్యంలో ఫిట్ అండ్ యాక్టివ్ తెలంగాణ 2ఖ మారథాన్ శారీరక సాక్షరత కార్యక్రమము నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రములో మహేశ్వరం నుండి సిరిగిరిపురం గెట్ వరకు 3ఖ రన్ నందు అత్యధి క సంఖ్యలో యువత గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది, అనంతరం శ్రీ శ్రీ రాజరాజేశ్వరి శివగంగా ఆలయ ప్రాంగణంలో యోగా కార్యక్రమాల యందు పాల్గొన్నారు,ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిధిగా రవీందర్ రెడ్డి ఇంచార్జ్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి హాజరు కావడం జరిగింది, అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలు యువకులు అం దరూ కూడా శరీరకముగా మానసికముగా ఆరోగ్యముగా ఉండడానికి వ్యాయామాలు, క్రీడల యందు పాల్గొని తమ యొక్క ఫిట్నెస్ ను కొనసాగించు టకు ఆరోగ్యంగా ఉండాలని, రోజువారిగా వాకింగ్, రన్నింగ్, జిమ్, లాంటి కార్యక్రమం చేయాలని తెలియజేశారు, ప్రతి ఒక్కరూ యోగా చేయడం ద్వారా మానసిక ప్రశాంతత ఉల్లాసంగా ఉండడంతో పాటు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో ఎంతో దోహదప డుతుందని తెలుపుతూ ప్రతి ఒకరికి తెలియజే శారు, కార్యక్రమంలో సర్పంచ్ నవీన్, సర్పంచ్ జొరల రమేశ్ , వార్డు సభ్యులు తింగిరికారి బేబీ, పోల్కం సునీత, ఆవులకాడి కిష్టామ్మ, స్వర్ణగంటి సంజీవ, మహమ్మద్ ఆజం, కడమోని స్వాతి, వత్తుల శాలిని, కాకి పరమేష్, దిద్దెల శ్రీశైలం, ఆకుల వీరిబాబు, సున్నం స్వప్నా, జటావత్ రుకే



ష్, రెవెళ్ళ చంద్రమౌళి, కర్రోల్ల చంద్రయ్య ము ధిరాజ్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కటి కల మహేందర్, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ కడ మోని ప్రభాకర్, శివగంగ ఆలయ కమిటీ ఛైర్మన్ అల్లే కుమార్ ,ఇందిరమ్మ కమిటీ సభ్య లు కర్రోల్ల రాములు, కాంగ్రెస్ పార్టీ మం డల అధ్య క్షుడు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కాకి ఈ శ్వర్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి, బంగరి గల్ల లాజర్, మహేశ్వరం గ్రామ పంచాయతి కార్యదర్శి సుజాత, పాల్గొన్నారు.

# రాజిరెడ్డి కుటుంబానికి కెహెచ్ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం



**ఆత్మకూరు (ఎం), మే 18, (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన నాయిని రాజిరెడ్డి ఆదివారం రాత్రి ఆకస్మికంగా మరణించారు. ఈ విషయం తెలుసుకున్న కెహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ క్రమంలోనే బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇస్తూ.. ఫౌండేషన్ తరఫున రూ. 10,000 (పది వేలు) ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి, సురేందర్, నాగయ్య, నర్సిరెడ్డి, నవీన్ తదితరులు పాల్గొని రాజిరెడ్డి భౌ తికకాయానికి నివాళులర్పించారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**